


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 7 అక్టోబర్ 2025 పేజీలు 10


# 1.5 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## కాంగ్రెస్ అభ్యర్ధి గెలుపే లక్ష్యంగా పని చేయాలి : మంత్రి వివేక్ వెంకటస్వామి



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి త్వరలో రానున్న శాసనసభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించే విధంగా ప్రతీ ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి పార్టీ నేతలు, కార్యకర్తలకు సూచించారు. బోరబండ డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో 1.5 కోట్ల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు కార్పొరేషన్ చైర్మెన్లు విజయ్ బాబు, బండ్రు శోభారాణి, స్థానిక కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్‌తో కలిసి మంత్రి వివేక్ వెంకటస్వామి సోమవారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలు చేపట్టిన ఈ తక్కువ కాలంలో ఎన్నికల హామీలను నెరవేర్చడానికి కృషి చేస్తుంది. ఇందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అర్హులైన ప్రతీ కుటుంబానికి రేషన్ కార్డు అలాగే రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయడంతో పాటు మౌలిక వసతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా పాలన విధానాన్ని ప్రజలకు వివరించి జూబ్లీహిల్స్‌కు రానున్న ఉప ఎన్నికల్లో హస్తం గుర్తు విజయానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు కాసుల మహేష్ గౌడ్, శివ కుమార్ గుప్త, ఆనంద్, ఇదాయత్, ఖలీల్, సుధాకర్ రెడ్డి, భూపతి రెడ్డి, బబ్లు గౌడ్, యూసుఫ్, కవిత, లక్ష్మి నాయక్, అలివేలు, శంకర్, భరత్, భాగ్యలక్ష్మి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిరోజ్ గూడ కమాన్ ప్రారంభించిన ఎమ్మెల్యే



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :

ప్రజల ఆధ్యాత్మిక అభివృద్ధిని , సాంస్కృతిక వారసత్వాన్ని కూడా కాపాడటం నా కర్తవ్యం అని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడలో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ముఖద్వారం (కమాన్) ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. ఈ కమాన్ నిర్మాణం కోసం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తమ స్వంత నిధుల నుండి రూ.25 లక్షలు ఖర్చు చేశారు.భక్తుల సౌకర్యార్థం నిర్మాణం పూం ్తయిన అనంతరం, ఎమ్మెల్యే స్వయంగా ప్రారం భోత్సవం చేసి ప్రజల సేవలో అంకితం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు గల మాట్లాడుతూ ...

మిగతా 2లో

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ జి. ముకుందరెడ్డి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చి ప్రజావాణిలోతమ బస్తీలకు సంబంధించిన సమ్యలను నేరుగా జిల్లా అదనపు కలెక్టర్ జి. ముకుందరెడ్డినికల్సి అందజేశారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంను పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి. ముకుందరెడ్డి పాల్గొని,ప్రజలనుంచి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన దరఖాస్తులను అధికారులు పరిశీలించి,వెంటనే పరిష్కరించేందుకు శాఖలవారిగా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సూచించారు. వికలాంగులు,వయో వృద్ధులు వాట్సాప్ నెంబర్‌ద్వారా వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సి.ఎం.ప్రజావాణిద్వారా వచ్చిన దరఖాస్తుల పురోగతిపై ఆయన సమీక్షించి, పెండింగ్‌లోఉన్న ఆర్జీలపై జాప్యం లేకుండా ప్రత0వ్యక దృష్టిని సారించాలన్నారు. ప్రజావాణిలో వివిధ శాఖలకు ంంబంధించి 206 ఆర్జీలు అందినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి,పి.డి. అశోక్ చక్రవర్తి, హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణ,లా ఆఫీసర్ శ్రీధర్,సి.పి.ఓ. డా. సురేందర్,ఎస్సీఎస్టీ శాఖ సంక్షేమ అధికారులు కోటాజీ,ప్రవీణ్, జి.ఎం. ఇండస్ట్రీస్ పవన్‌కుమార్,కలెక్టరేట్ ఇన్‌ఛార్జి ఏ.ఓ. విజయలక్ష్మి,జిల్లా సర్వే అధికారి శ్రీరామ్‌తోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 157 విన్నపాలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):సోమవారం జీహెచ్ఎంసీ వ్యాప్తంగా నిర్వహించిన ప్రజావాణి' కి మొత్తం 157 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి.జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంకు మొత్తం 157 విన్నపాలు రాగా, జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 87 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 31, సికింద్రాబాద్ జోన్ లో 22, శేరిలింగంపల్లి జోన్ లో 14, ఎల్బీనగర్ జోన్ లో 13, చార్మినార్ జోన్ లో 7 ఫిర్యాదులు అందాయి.జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 70 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 32, ఇంజనీరింగ్ 26, రెవెన్యూ 5, హెల్త్ అండ్ శానిటేషన్ 3, యు.బి.డి 2, యు.సి.డి, స్పోర్ట్స్ విభాగాలకు ఒక్కొక్కటి చొప్పున ఫిర్యాదులు అందాయి. ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను స్వీకరించిన జిహెచ్ఎంసి అధికారులు సత్వర పరిష్కారానికి సంబంధిత విభాగాల అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు రఘు ప్రసాద్, వేణు గోపాల్, సుభద్ర దేవి, అలివేలు మంగతాయారు, సిసిపి శ్రీనివాస్, మెయింటెనెన్స్ చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్, ఇరిగేషన్ సిఈ నిత్యానంద, అడిషనల్ సిసిపి లు ప్రదీప్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
7 అక్టోబర్ 2025

# 10న నగరానికి ఆర్‌సీఎం రూపాంతరణ యాత్ర

## ఆరోగ్యం, జీవన విలువలే లక్ష్యం

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: భారతదేశంలో ప్రముఖ డైరెక్ట్ సెల్లింగ్ కంపెనీ ఆర్‌సీఎం తన 25వ వార్షికోత్సవంలో భాగంగా అక్టోబర్ 10వ తేదీన హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీ గ్రౌండ్స్‌కు ఆర్‌సీఎం రూపాంతరణ యాత్ర రానుంది. ఈ సందర్భంగా ఆర్‌సీఎం మేనేజింగ్ డైరెక్టర్ సౌరభ్ ఛాబ్రా మాట్లాడుతూ ఈ యాత్ర కొత్త జీవనోపాధి అవకాశాలు, స్వయం సమృద్ధి దిశగా మార్గం చూపుతుందన్నారు. దేశవ్యాప్తంగా 100 రోజులు, 17,000 కిలోమీటర్ల ప్రయాణంలో 75 నగరాలను సందర్శించనున్నామని పేర్కొన్నారు. ఇది 'స్వస్థ్య (ఆరోగ్యం), సేవా (సేవ), సంస్కార (జీవన విలువలు)' అనే సందేశాన్ని వ్యాప్తి చేస్తుందన్నారు. ఈ ప్రచారం ద్వారా ఇది కేవలం డైరెక్ట్ సెల్లింగ్ సంస్థ మాత్రమే కాకుండా, ప్రజల కేంద్రీకృతంగా, విలువల ఆధారంగా నడిచే ఉద్యమం అన్నది బలంగా చాటుతుందన్నారు. ఈ కార్యక్రమం రెండు భాగాలుగా నిర్వహించనున్నామని తెలిపారు. ఉదయం ఆరోగ్యం, సేవకు సంబంధించిన కార్యకలాపాలు, సాయంత్రం సంఘీకృత వేడుకలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఆర్‌సీఎం అనుభవాన్ని సమగ్రంగా అందించేందుకు 'రూపాంతరణ మేళా' కూడా కలదన్నారు. ఈ సందర్భంగా ఆర్సీఎం మేనేజింగ్ డైరెక్టర్ ప్రియాంక అగర్వాల్ మాట్లాడుతూ రూపాంతరణ యాత్ర అనేది కేవలం మార్పు ప్రయాణం మాత్రమే కాదని, ఇది ఒక ఉద్యమం కూడా తెలిపారు. మహిళలు బలంతో, దృష్టితో, శ్రద్ధతో నాయకత్వం వహించినప్పుడు, కేవలం తమ భవిష్యత్తునే మాత్రమే కాకుండా, దేశ భవిష్యత్తును కూడా మారుస్తారన్న విషయాన్ని మనం మర్చిపోకూడదన్నారు. ఆర్సీఎం సీఈఓ మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యం నుంచి ఫ్యాషన్, లైఫ్‌స్టైల్ వరకు, ఆర్సీఎం ఉత్పత్తులు గర్వంగా 'మేడ్ ఇన్ ఇండియా' గా ఉంటాయన్నారు. అద్భుతమైన ప్రమాణాలతో తయారుచేయబడుతాయన్నారు.

# సోనాలికా ట్రాక్టర్స్ కొత్త రికార్డు సెప్టెంబర్‌లోనే 20,786 ట్రాక్టర్ల అమ్మకాలు




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశ నంబర్ వన్ ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ సోనాలికా, తన హెవీ డ్యూటీ ట్రాక్టర్లతో మరోసారి పండుగ వాతావరణాన్ని తెచ్చిపెట్టింది. గత రికార్డులన్నింటినీ బద్దలు కొట్టి, సెప్టెంబర్ 2025లో 20,786 ట్రాక్టర్ల అత్యధిక నెలవారీ అమ్మకాలు నమోదు చేసింది. దేశీయ మార్కెట్లో బలమైన డిమాండ్, రైతుల ఉత్పాదకత లాభదాయకతను పెంచే అనుకూల పరిష్కారాలపై నిబద్ధత ఇవన్నీ కలిసివచ్చి సోనాలికాకు ఈ ఘన విజయాన్ని అందించాయి. ప్రస్తుతం పండుగ సీజన్ ఉత్సాహం కొనసాగుతుండటంతో, కంపెనీ ఆగస్టు నుంచి "హెవీ డ్యూటీ ధమాకా" ఆఫర్‌ను విస్తరించింది. రైతులకు అత్యాధునిక సాంకేతికతను అందుబాటులోకి తేవడంలో ఇది ప్రధాన పాత్ర పోషిస్తోంది. అదనంగా, కేంద్ర ప్రభుత్వం ఇటీవల ట్రాక్టర్లపై జీఎస్టీ ను 12 శాతం నుంచి 5 శాతం కి తగ్గించడం రైతుల కొనుగోలు శక్తిని మరింత పెంచింది. దీంతో సోనాలికా ట్రాక్టర్లు మరింత సరసమైన ధరల్లో, సులభంగా రైతుల దరికి చేరుతున్నాయి. ప్రపంచంలోనే అతి పెద్ద ఇంటిగ్రేటెడ్ ట్రాక్టర్ తయారీ కర్మాగారం మద్దతుతో సోనాలికా నాణ్యమైన యంత్రాలను సకాలంలో రైతులకు అందిస్తూ ముందుకు సాగుతోంది. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రామన్ మిట్టల్ మాట్లాడుతూ "సెప్టెంబర్‌లోనే 20,786 ట్రాక్టర్ల అమ్మకాలతో మా ఆల్‌టైమ్ హై రికార్డు నెలకొల్పినందుకు గర్వంగా ఉంది. రైతులే మా ప్రేరణ. వారి కలలు, వారి విశ్వాసమే మమ్మల్ని కొత్త విజయాల వైపు నడిపిస్తున్నాయి. విస్తరించిన వర్షాకాలం, కేంద్ర ప్రభుత్వం చేసిన జీఎస్టీ తగ్గింపు ఇవి రైతుల విశ్వాసాన్ని మరింత పెంచాయి. ప్రతి పంటలోనూ రైతు పురోగతికి మేము అండగా ఉంటాం" అన్నారు. రైతు స్ఫూర్తి, ప్రభుత్వం తీసుకున్న అనుకూల నిర్ణయాలు, సోనాలికా టెక్నాలజీ ఆధారిత వ్యూహాలు ఇవన్నీ కలిసివచ్చి సెప్టెంబర్ నెలను చరిత్రాత్మకంగా మలిచాయి.

# గురవు బి.నారాయణకు నివాళులర్పించిన మంత్రి వాకిటి శ్రీహరి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఓర్పుతో విద్యను నేర్పించి తమ ఉన్నతికి కారణమైన గురువులు చిరస్మరణీయులని పశుసంవర్ధక, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నరు.ఈ మేరకు మక్తల్ నియోజవర్గానికి చెందిన తన చిన నాటి గురువు బి. నారాయణ (91సం వత్సరాలు) హైదరాబాద్ ముషీరాబాద్ లోని రాంనగర్ లో వయో భారంతోమరణించడం జరిగింది.ఈ విషయాన్నీతెలుసుకున్న మంత్రి వాకిటి శ్రీహరి స్వయంగా వెళ్లి గురువుకు అశ్రు నివాళిలు అర్పించి గురుబక్తి నిచాటుకున్నారు.వారి కుటుంబాన్ని పరమర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...గురువులుమహోన్నతుల న్నారు. అలాంటి గురువులను స్మరించుకోవడం మన సంప్రదాయమన్నారు.ఈ సందర్బంగా తన చిన నాటి గురువైన బి.నారాయణ విశ్రాంత హెడ్ మాస్టర్ తొ ఆయనకు ఉన్నఅనుబంధాన్ని,జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమం లో మాజీ విశ్రాంత ఐజి ఆకుల నరసింహ,ప్రముఖ న్యాయవాది ఎ.సత్య నారాయణ,మద్దెల వీడు సర్పంచ్ కొత్త వెంకటప్ప,బాలకృష్ణ రెడ్డి,గోపాల్ రెడ్డి,కున్సీసుదర్శన్, ఆంజనేయులు సూర్య తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా గ్రీన్ కార్డ్‌కు వేగవంతమైన మార్గం - ఇమ్మిగ్రేషన్ నిపుణులు




సోమాజిగూడ/మేజర్ న్యూస్: అమెరికా గ్రీన్ కార్డ్ పొందాలనుకునే భారతీయులకు వేగవంతమైన మార్గం ఇంకా ఇబి%-%5 ఇన్వెస్టర్ వీసా పథకంనే అని ఇమ్మిగ్రేషన్ నిపుణులు తెలిపారు. ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కార్యాలయంలో న్యూయార్క్ ఇమ్మిగ్రేషన్ ఫండ్ ఆధ్వర్యంలో సోమవారం ఇబి%-%5 వీసా ప్రోగ్రాం అవలోకనం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్మిగ్రేషన్ న్యాయవాది ఇల్యా ఫిష్కిన్ మాట్లాడుతూ, "వలస నియమాలపై గందరగోళం, దీర్ఘకాలిక పెండింగులు ఉన్నా ఇబి%-%5 ప్రోగ్రాం అమెరికా గ్రీన్ కార్డ్ పొందడానికి వేగవంతమైన మార్గం" అని అన్నారు.అయితే ఇన్వెస్టర్లు రీజినల్ సెంటర్లు, వాటి ప్రాజెక్టుల వివరాలు, గత చరిత్ర, లీగల్ కేసులు, పెట్టుబడి రిటర్న్‌లు వంటి అంశాలను జాగ్రత్తగా పరిశీలించాల్సిన అవసరం ఉందని హెచ్చరించారు. ఇబి%-%5 ప్రోగ్రాం ద్వారా పెట్టుబడిదారులు, వారి కుటుంబ సభ్యులు అమెరికాలో శాశ్వత నివాసం పొందే అవకాశం లభిస్తుంది. ఉద్యోగదాత స్పాన్సర్ అవసరం లేకుండా స్వీయ ఆధారిత పథకంగా ఇది గుర్తించబడింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుబ్బా రాజు పేరిచెర్ల, సంపన్న మల్హోత్రా (ఇబిశివ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ భాగస్వాములు) మాట్లాడుతూ, "అమెరికా ప్రభుత్వం ఫెడరల్ చట్టం ద్వారా విదేశీయులకు పెట్టుబడి ద్వారా శాశ్వత హోదా కల్పించే ఈ పథకాన్ని అందిస్తోంది" అన్నారు.ప్రస్తుతం ఈ బృందం హైదరాబాద్‌లో పరిశ్రమల ప్రతినిధులు, పెట్టుబడిదారులతో సమావేశాలు నిర్వహిస్తోంది. తదుపరి విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టనుందన్నారు.

# మార్వాడి గో బ్యాక్ జేపీసీ చైర్మన్‌గా డాక్టర్ పిడమర్తి రవి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో మార్వాడీలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా సోమవారం మార్వాడి గో బ్యాక్ జేపీసీ రాష్ట్ర కమిటీ నియామకం జరిగింది మార్వాడి గో బ్యాక్ జేపీసీ చైర్మన్ గా డాక్టర్ పిడమర్తి రవి ని 11 సంఘాల నాయకులు కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఈ పిడమర్తి రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వ్యాపారస్తులు కొత్తగా షాపు పెట్టడానికి వీలులేదని అన్నారు మార్వాడి తెలంగాణ రాష్ట్రాని కల్తీమయం చేశారని దానిని సమర్థవంతంగా ఎదుర్కొంటామని అన్నారు.దీపావళి తర్వాత రాష్ట్ర పర్యటన ఉంటుందని రవి అన్నారు కో చైర్మన్ కరాటే శ్రీహరి ,రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ బొమ్మెర స్టాలిన్ , బోరెల్లి సురేష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు అందే కృష్ణ , వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ సన్నీ,. రాములు నేత, డాక్టర్ మీసాల మల్లేష్ , వైస్ చైర్మన్ గజ్జల మల్లికార్జున్, మాదుగుల నరసింహ, గుర్రం కోటేష్ రాష్ట్ర కార్యదర్శి మాదుగుల శివ , హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు చాగంటి శేఖర్ ,సికింద్రాబాద్ కిషన్ యాదవ్ మహబూబ్నగర్ బుర్ర సురేష్ , యూత్ ప్రెసిడెంట్ నక్క మహేష్ , మహిళ అధ్యక్షురాలు కోటగిరి ఉషారాణి, కన్వీనర్స్ శ్రీనివాస్ రెడ్డి గజ్జల, మహిళ కన్వీనర్ వరలక్ష్మి , ఓయూ జెఎసి అధ్యక్షులు ఎండి రహీంలను ఎన్నుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పాదయాత్ర

## ప్రజా పాలనకు పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం

## - కంజర్ల విజయ లక్ష్మీ యాదవ్




ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. రాష్ట్ర ప్రజలు ఎదుర్కుంటున్న కష్టాలను తీర్చడానికి ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ గెలుపును లక్ష్యంగా చేసుకొని పాదయాత్ర ద్వార ప్రజల వద్దకు వెల్తున్నానని ఆ పార్టీ నాయకురాలు కంజర్ల వియజలక్ష్మి యాదవ్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఎర్రగడ్డ, షేక్‌పేట డివిజన్లలోని పలు బస్తీలలో విజయలక్ష్మి సోమవారం ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరిస్తు రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ విజయానికి సహాకరించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.

# ఫిరోజ్ గూడ కమాన్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**మొదటి పేజి తరువాయి :**

స్థానికులు భక్తుల కోరిక మేరకు ఈ కమాన్‌ను నిర్మించడం సంతృప్తిని కలిగించింది అని అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జి రాగిడి లక్ష్మా రెడ్డి , కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి , సతీష్ గౌడ్ , ఖాజా , సుధాకర్ రెడ్డి , ఎడ్ల ప్రభాకర్ ,శ్రీనివాస్ ,రామచందర్ , ఎడ్ల సదానంద్ , యాదయ్య , సూర్యనారాయణ , ఎడ్ల అశోక్ , యెర్ర మహేష్ , మల్లారెడ్డి, పాశం కృష్ణ యాదవ్, ఎడ్ల శ్యాం , ఎడ్ల మనోజ్ కుమార్ , స్థానిక భక్తులు, పెద్దలు, పార్టీ నాయకులుపెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



దీన్ దయాళ్ నగర్ కాలనీకి చెందిన కమ్యూనిటి హాల్ లో బాలాజీ నాయక్ 60 వ వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్ర మానికి వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్య లక్ష్మి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ వాసుల ఆనందోత్సాహాల నడుమ బాలాజీ నా యక్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారికి, కార్పొరేటర్ తో పాటు కాలనీ వాసు లు 60 వ వివాహ వార్షికోత్సవ, దసరా శుభా కాంక్షలు తెలియజేశారు.

# ఫ్యూచర్ టీచర్ అకాడమీ..

## 'కళాసంగమం' సందడి!!







ముషీరాబాద్,మేజర్న్యూస్ : 'కళాసంగమం 2025' ఫ్యూచర్ టీచర్ అకాడమీ ఆధ్వర్యంలో పండుగలా సందడిగా నిర్వహించారు. డా.రేవతీ ప్రసాద్ (వ్యవస్థాపకులు, ఫ్యూచర్ టీచర్ అకాడమీ, ఏఐఈఎఫ్- స్టేట్ డైరెక్టర్,భరతనాట్యగురువు)ఈ నృత్యవేడుకను నిర్వహించారు.ఛైర్మెన్ ఎన్వీ ప్రసాద్, నాట్యగురువు డా.శ్రీనివాసరావు,దైవజ్ఞశర్మ(సరస్వతీదేవీ ఉపాసకులు),సంధ్యాజనక్(ప్రముఖ సినీనటి), అప్పారావు(జబర్దస్త్) -అతిథులుగా పాల్గొన్నారు.దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఫ్యూచర్ టీచర్స్ అకాడమీ భరతనాట్యోత్సవాలను నిర్వహించడం, పలు వేదికలపై అకాడమీ బాలలు పాల్గొని విజేతలుగా నిలవడం అభినందనీయమని, అతి తక్కువ సమయంలోనే జాతీయస్థాయిలో ఫ్యూచర్ టీచర్స్ అకాడమీ బాలలు మంచి విశేషమైన కీర్తిని పొందారని అతిథులు ప్రశంసించారు. పలు దేవాలయాల వేడుకల్లో అకాడమీ బాలలు పాల్గొంటూ దైవానికి తమ నృత్యనివేదన చేస్తున్నారని, అది తమ అకాడమీ అదృష్టమని రేవతీ ప్రసాద్ పేర్కొన్నారు. సంస్థకు అండగా వుంటున్న పేరెంట్స్కు,ప్రతిభ చూపుతున్న బాలలకు ఆమె అభినందనలు తెలిపారు.



లింగోజిగూడా డివిజన్ పరిధిలోని గ్రీన్ పార్క్ కాలనీలో గత 15 రోజుల నుంచి పలు రోడ్ల నందు డ్రైన్ నీరు పొంగిపొర్లుతున్నాయి అనే సమాచారంతో స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అధికారులతో కలిసి సోమవారం సమస్యను పరిశీలించారు. కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్

# ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మన జీవితాల్లో ఉపాధ్యాయుది ఉన్నత స్థానం , మనల్ని జ్ఞానవంతులుగా మార్చడంలో ఉపాధ్యాయుడి సహకారం అమూల్యమైనది అని తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ అన్నారు. సోమవారం మాసబ్ ట్యాంక్లోని తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ స్టేట్ చాప్టర్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఉపాధ్యాయులు కేవలం పుస్తకాలలోని పాటలు మాత్రమే కాదని, జీవితంలో క్రమశిక్షణ, దయ మరియు మంచి మర్యాదలను బోధించే వ్యక్తులు అని ఆయన అన్నారు.తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ రాజ్నారాయణ్ ముదిరాజ్ యుఎస్ఎ పర్యటనకు ఒక సందేశంలో ఉపాధ్యాయులను గౌరవించడానికి మరియు సమాజానికి వారి గణనీయమైన సహకారాన్ని గుర్తించడానికి ఈ రోజు ఒక ప్రత్యేక సందర్భం అని అన్నారు. ఈ సందర్భంగా, తెలంగాణ విశ్వవిద్యాలయ స్థాయి నుండి ఒకరు మరియు ఉన్నత పాఠశాల స్థాయి నుండి ఇద్దరు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2025 కు ఎంపికయ్యారు. అత్తాపూర్లోని ఎస్ ఎస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రిన్సిపాల్ శ్రీమతి కె. శ్రావణి గత గత 20 సంవత్సరాలుగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ప్రిన్సిపాల్ గా తర్వాత సొంతంగా ఎస్ఎస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాల నెలకొల్పి ప్రిన్సిపాల్ గా ఎన్నో అవార్డులు అందుకున్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రజిని ద్వారా ఉత్తమ మహిళా అవార్డు కూడా అందుకున్నారు. సూపర్ గ్రామర్ హై స్కూల్స్ విద్యా సంస్థల డైరెక్టర్ మహ్మద్ ముబాషీర్ మోయుద్దీన్ మరియు కులీ కుతుబ్షా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ సీనియర్ లెక్చరర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తిని ముఖ్య అతిథి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ శాలువా, జ్ఞాపిక, పూలమాల మరియు ప్రశంసా పత్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా, కౌన్సిల్ కోఆర్డినేటర్లు జి. వేణుగోపాల్ , బిచుకారి సూర్య, మిస్. జైనాబ్ ఫాతిమా, కరీమా ఖాతున్, ఖుషి కుమారి, రబియా అంజుమ్, ఉపాధ్యాయులు , లెక్చరర్లు అవార్డు గ్రహీతలను సత్కరించి అభినందించారు.




# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కుట్టు మిషన్ల పంపిణీ పర్యవేక్షణలో కాంగ్రెస్ నాయకుడు నవీన్ యాదవ్





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ప్రభుత్వం చేపట్టిన మహిళా శ్రేయస్సు కార్యక్రమంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం మూడవ రోజుకూడా విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని యూసఫ్ గూడా మహమ్మద్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు, జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్ఏ నవీన్ యాదవ్ స్వయంగా పర్యవేక్షించారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి దశలోనూ సిబ్బందిని సమన్వయం చేస్తూ కార్యక్రమాన్ని సజావుగా కొనసాగించారు. ప్రతి మహిళా లబ్ధిదారికి కుట్టు మిషన్ సమయానుసారంగా అందేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా మహిళలు ఆర్థికంగా స్వావలంబులుగా మారే అవకాశం లభిస్తోంది. ప్రతి కుటుంబంలో ఒక మహిళ శక్తివంతం అయితే ఆ కుటుంబం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుంది" అని అన్నారు. కుట్టు మిషన్లు అందుకున్న మహిళలు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, నవీన్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ కార్యక్రమం మా జీవితాల్లో కొత్త ఆశలు నింపిందని ఆనందం వ్యక్తం చేశారు.

## క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలి

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 06 ) క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తిని చాటాలని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు, సంఘ సేవకులు పాపిశెట్టి రాము అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని అయ్యప్ప దేవాలయ సమీపంలో వస్పుల శివ కుమార్ స్మారకార్థంగత 5 రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నీ సోమవారంతో ముగిసింది..

# చైన్ స్నాచింగ్లకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన హబీబ్నగర్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః బంగారు మంగళసూత్రాన్ని తస్కరించి పరారైన ఇద్దరు పాత నేరగాళ్లను హబీబ్నగర్ పోలీసులు అరెస్టు చేసి,వారివద్దనుంచి నాలుగు తులాల బంగారు మంగళసూత్రం,రూ.34,100 నగదును స్వాధీనం చేసుకుని,వారిని సోమవారం రిమాండ్కు తరలించినట్లు సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి.చంద్రమోహన్ తెలిపారు. ఈమేరకు హబీబ్నగర్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైన్ స్నాచింగ్లకు పాల్పడే నిందితుల వివరాలను వెల్లడించారు. మల్లేపల్లి సయ్యద్ ఆజం కాలనీకి చెందిన మహ్మద్ సద్దాం (32),నాంపల్లిలోని అఫ్జల్సాగర్కు చెందిన ఉపదేవ్ శివ (31)లు స్నేహితులు వీరిద్దరు దుర వ్యసనాలకు బానిసై,జంట నగరాల్లో 30వరకు స్నాచింగ్ దొంగతనాలకు పాల్పడి .జైలు జీవితంను అనుభవించిన తర్వాతకూడ వారిద్దరు పాత అలవాట్లను మానుకోలేదని డి.సి.పి. తెలిపారు. ఈనెల4వ తేదిన సీతారాంబాగ్కు చెందిన దారమొల్ల నాగమణి అనే ఓ వృద్ధ మహిళా అల్లంను అమ్ముతుంది. వీరిద్దరుకల్సి అల్లం కొనుగోలు చేస్తున్నట్లు నటించి, ఒక్కసారిగా మెడలోనుంచి బంగారు మంగళ సూత్రాన్ని లాక్కొని,పరారీ కావడంతో, బాధితురాలు తమ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిందన్నారు. జోన్ అదనపు డి.సి.పి. కృష్ణ గౌడ్ ఆదేశాలమేరకు ఆసిఫ్నగర్ డివిజన్ ఏ.సి.పి. బి. కిషన్ కుమార్ ఆధ్వర్యంలో హబీబ్నగర్ పోలీసులు రంగంలోకిదిగి, పరారీ అయిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసి,వారివద్దనుంచి నాలుగు తులాల బంగారు మంగళసూత్రాన్ని,రూ.34,100 ల నగదును స్వాధీనం చేసుకుని వారివద్దరిని రిమాండ్కు తరలించినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఎస్. సైదులు,డి.ఎస్.ఐ. ఎం. ఆశోక్కుమార్, పి.సి.లు సి. రవి, బి. శ్రీకాంత్,ఏఆర్పిసి మహ్మద్ రషీదుద్దీన్,పి.సి. నియాజ్ అహ్మద్లు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE CUM IV M.M. MEDCHAL DIST. AT: L.B.NAGAR**

O.S.No. 1167 of 2025

Between:-

1. Pittala Narsing Rao S/o. Late P. Gopal, Aged about 48 years, Occ: Pvt. Employee 2. Pittala Jagadish S/o. Late P. Gopal, aged about 47 years, Occ: Pvt. Employee Both R/o. H.No.6-12, Indira Nagar colony, Boduppal Muncipal Corporation, Medipally Mandal, Medchal Dist.. 500092. 3. Pittala Srinivas S/o. Late P. Gopal, aged about 42 years, Occ: Pvt. Employee R/o. H.No.12-15-906 Manikeshwari Nagar OU Campus, Hyderabad-50007. 4. Smt. Vakiti Jyothi W/o. V. Venkata Ramulu D/o. Late P. Gopal, Occ: House Hold, R/o. H.No.1-9-278/49/C/53, Balaji Enclave Balajinagar, Boduppal Muncipal Corporation, Medipally Mandal, Medchal Dist. 500092. ... Plaintiffs

**A n d**

1. The Tahsildar, Medipally Mandal, Medchal Dist.
2. All concerned ... Defendants

NOTICE

To
All Concerned .. Defendant No.2

Please take notice that, the Plaintiffs have filed the above suit for Declaration, to declare the Plaintiffs are the legal heirs of Late P. Gopal and his below mentioned property i.e.

**SCHEDULE OF PROPERTY**

All that the House bearing No.6-12 in Gramakantam, admeasuring 100 Sq.yards or 83.6 Sq.mts. situated at Boduppal village and Grampanchayath, Ghatkesar Mandal, Ranga Reddy Dist. Presently under Boduppal Muncipal Corporation, Medipally Mandal, Medchal Dist. bounded by:- North :: 20' wide Road South :: Neighbour's House East Neighbour's House West Neighbour's House and the same is Posted for your appearance before the above said Hon'ble court, if anybody have any claim or right on the above said property may appear before the Hon'ble court with relevant documents either in person or through an advocate on 24-10-2025 at about 10.30 a.m. failing which the matter will be decided on merits.

(By Order of the Court)

M/s. **P.SREERAM REDDY MOHD. MAHABOOB ALI, MOHD. SIRAJ**
Advocates, # 2-26/2, Mallikarjuna Nagar Opp: Uppal Bus Depot, Hyderabad-500092, Cell: 9848588659
Advocate for Plaintiffs

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT AT HAYATHNAGAR.**

O.S.NO. 747 of 2025

Between:
Muddam Gula Lakshmi and others ... PLAINTIFFS

A N D

1. The Tahsildar, Abdullapurmet Mandal, R.R. District. At: Abdullapurmet (Village & Mandal). ...DEFENDANT No.1
2. All Concerned ...DEFENDANT No.2

To
ALL CONCERNED

Please take notice that the Plaintiffs herein filed the above suit against Tahsildar Abdullapurmet Mandal and All concerned for Declaration to declare the Plaintiffs as the legal heir of Late Muddam gula Hanumanthu @ Muddangula Hanumaiah, who is the absolute owner and possessor of below mentioned property. The above case is posted to 10-10-2025 for your appearance.

Therefore the general public hereby informed that if anybody having objections you may appear before the Hon'ble Prl. Junior Civil Judge Court, At: Hayathnagar on 10-10-2025 at 10.30 A.M either in person or through an Advocate, otherwise, the matter will be decided in your absence as exparte.

SCHEDULE OF PROPERTY

All that the house bearing No.2-72 constructed on Plot No.36, adm., 48.4 Sq. yards, having plinth area of 120.8 Sft. of RCC roof, in survey numbers 69/ఆ , 70/ అ , 79/ఆ , 79/ఆ , 79/ ఇ and 79/ ఈ , in Bank Colony, Munaganoor Village, Abdullapurmet (the then Hayathnagar) Mandal, Ranga Reddy District bounded by: NORTH : Neighbours land. SOUTH : Plot No.37. EAST: 30' Wide Road.WEST: Neighbours land

(BY ORDER OF THE COURT)

**T. ESHWAR GOUD,** Advocates.
Office at Plot No.274, Shanti Nagar, Hayathnagar, Vanasthalipuram, R. R. Dist.
Counsel for the Plaintiffs.

# స్వార్థ రాజకీయాలు మాకు తెలవవు

- ప్రజల కోసం పని చేసే ప్రభుత్వ మాది
- గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే కాలనీ ప్రజలకు ఇబ్బందులు
- ఉనికిని చాటుకుంటానికే ఫోటోలకు ఫోజులు : కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : మాకు స్వార్థం కోసం రాజకీయాలు చేయడం రాదని, కేవలం ప్రజల కోసమే పనిచేసే ప్రభుత్వం మాదని లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గత 15 రోజులుగా గ్రీన్ పార్క్ కాలనీ 30 ఫీట్ రోడ్ వద్ద ఉన్న బాక్స్ డ్రెయిన్ నిండిపోవడంతో రోడ్డు మీదకు వరద నీరు ప్రవహిస్తోంది. ఎట్టకేలకు కార్పొరేటర్ జిహెచ్ఎంసి అధికారుల సహకారంతో సోమవారం సమస్య పరిష్కార దిశగా మారింది. ఈ సందర్భంగా ధర్పల్లి మాట్లాడుతూ ముఖ్యంగా పైన ఉన్న జిల్లేగూడ చెరువు నుంచి అధికంగా నీరు రావడం వలన ఈ సమస్య మరింత తీవ్రంగా మారిందన్నారు.ఇప్పటికే 40 ఫీట్ రోడ్ వైపు డైవర్షన్ చేయడానికి ?10.50 లక్షల రూపాయలతో (ఫైల్ నెంబర్. 25000514) ప్రాజెక్ట్‌కి శాంక్షన్ లభించింది. కానీ వర్షాల కారణంగా అధికారులు పనులు ప్రారంభించ లేకపోయారు. దీనిని కొంత మంది స్వార్థ ప్రజాపతినిధులు కావాలనే సమస్యను జటిలం చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, కొంతమంది నాయకులు కేవలం పర్యటనల పేరుతో ఫోటోషూట్లు చేస్తుంటే, అధికారులు మాత్రం ప్రజలకు ఇబ్బంది కలగకుండా నిరంతరం పనిచేస్తున్నారు. ఎట్టకేలకు సోమవారం 30 ఫీట్ రోడ్‌పై నిలిచిపోయిన నీటిని 40 ఫీట్ రోడ్ వైపు డైవర్ట్ చేసే పనులు ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమంలో ఈ ఈ కార్తిక్, డి. రవి చంద్, ఏ. విజయ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాకేష్ మరియు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# పెంచిన చార్జీలపై బస్ భవన్ వద్ద ఆప్ నిరసన

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హైదరాబాద్ నగరంలో ఆర్టీసీ బస్సు చార్జీల పెంపు దుర్మార్గం అని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నేతలు బుర్ర రాము గౌడ్, విజయ్ మల్లంగి, ఎంఏ. మజీద్ లు ఆగ్రహం వ్యక్తం చేసారు. మూడు నెలల క్రితమే విద్యార్థుల బస్సు పాసులు 30 % , 50 % పెంచిన ప్రభుత్వం , మళ్లీ ఇప్పుడు హైదరాబాద్ ప్రజలపై మరోసారి బస్సు చార్జీలు పెంచి పేద మధ్యతరగతి కుటుంబాల సంపదను దోచుకుంటుందని మండిపడ్డారు. హైదరాబాద్, లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 50% బస్సు చార్జీలను పెంచడం అంటే, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం పట్ల ఎటువంటి చిత్తశుద్ధి లేదని స్పష్టమవుతుందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలకి సామాన్య ప్రజలను ఇన్ని ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు రాబోయే ఉప ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్తారని అన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆమ్ ఆద్మీ పార్టీ పథకాన్ని కాపీ కొట్టి, ఒకవైపు మహిళలకు ఉచిత రవాణా అంటూ




మరొకవైపు పురుషులపై విద్యార్థులపై చార్జీల పెంపు పేరిట ఆర్థిక భారాన్ని మోపడం దారుణమన్నారు. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ మహిళలకు ఉచిత బస్సు రవాణా పథకం కల్పిస్తూ, పురుషులపై ఎటువంటి చార్జి పెంపుల భారం మోపలేదని వారు గుర్తు చేసారు. పెంచిన బస్ చార్జీలకు నిరసనగా అక్టోబర్ 8న బస్ భవన్ వద్ద ఆప్ నిరసన కార్యక్రమం చేపడుతుందని వారు తెలిపారు.

# ఎస్ఎన్ డీపీ నిధులతో నాలా నిర్మాణం చేపట్టాలి

## -అధికారులతో కలిసి సూర్యనగర్‌లో కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి పర్యటన





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సఫిల్ గూడ (మినీ ట్యాంక్ బండ్) చెరువు దిగువనున్న సూర్య నగర్ కాలనీలోని నాలాలు అన్ని ఎస్ఎన్ డీపీ( ఫేస్-2) నిధులతో చేపట్టాలని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అధికారులను కోరారు. సోమ వారం ఆమె, వినాయక్ నగర్ డివిజన్ పరి ధిలోని సూర్యనగర్ కాలనీలో ఎస్ఎన్ డీపీ ఈఈ మాధవిలత, డీఈ సందీప్ , మల్కాజిగి రి సర్కిల్ ఈఈ లక్ష్మణ్, డీఈ లౌక్య, ఏఇ నవీన్ లతో కలిసి పర్యటించారు. ఈ సంద ర్భంగా నాలా సమస్య లను వారు పరిశీలిం చారు. అనంతరం కార్పొరేటర్ రాజ్య లక్ష్మి మాట్లాడుతూ బండ చెరువు దిగువ ఉండటం తో గతంలో నిర్మించిన పురా తన కాలం నాటి నాలాలు ద్వారా మురుగు నీరు, చెత్తచెదారం అంతా సూర్యనగర్ కాలనీలోకి చేరుతుందని, ముఖ్యంగా వర్షం బాగా కురిసిన సమయం లో ఎగువ కాలనీలు నీరంతా ఈ కాలనీకి చేరి నాలాలు పొంగి పొర్లి ఇళ్ళ ఎదుటే నిలచి పోతుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తన అభ్యర్థ న మేరకు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో రూ 2 కోట్లు నిధులు మంజూరు అయినప్పటికీ, అప్పట్లో ఎన్నికల కోడ్ కారణంగా ఆ నిధులు విడుదల కాలేదని ఆమె తెలిపారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన ఆ నిధులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభు త్వం హయంలో విడుదల చేయలేదన్నారు. ఈ నాలా ఒక పెద్ద ప్రాజెక్ట్. ఇది సమగ్రంగా పరిష్కరించాల్సిన అవసరం ఉన్నందున, మరో మారు ఈ సమస్యపై తాను జీహెచ్ఎం సీ కమిషనర్ కర్ణన్ ని కలిసి విన్నవించానని తెలిపారు. డివిజన్ లో తీవ్రంగా ఉన్న ఈ సమస్యలను గుర్తించి ఇకనైనా ఎస్ ఎన్ డిపీ 2 దశలో ఈ పనిని చేపట్టాలనే తన అభ్య ర్థనను గ్రేటర్ కమిషనర్ కర్ణన్ ఎండార్స్ చేశారని కార్పొరేటర్ తెలిపారు. ఇందులో భాగంగానే ఈ రోజు ఈ నాలా నిర్మాణ పనుల కోసం అధికారులతో కలిసి సర్వే చేయడం జరిగిందన్నారు. సాధ్యమైనంత త్వరగా టెండర్లు పిలిచి ఈ పనులు ప్రారం భించాలని కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, అధికారు లను కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు వెంకటేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## జలమండలిలో 7 మంది ఉద్యోగుల పదవీ విరమణ



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):జలమండలి పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 7 మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. వీరిలో పలు స్థాయిల్లో పనిచేసే ఉద్యోగులు ఉన్నారు.వీరందరిని ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాలు చెక్కు రూపంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో పీ అండ్ ఏ సీజీఎం సురేష్, జీఎం సరస్వతి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రసాయన శాస్త్రంలో వెంకన్న గుజ్జకు పీహెచ్‌డి



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి వెంకన్న గుజ్జ డాక్టరేట్ కు అర్హత సాధించారు. సంభావ్య చికిత్సా ఏజెంట్లుగా నూతన ట్రయాజోలైల్టెట్రా జోల్, ట్రయాజోల్, ఆక్సాడియాజోల్ హెటెరోసైక్లిక్ ఉత్పన్నాల రూపకల్పన, సంశ్లేషణ, జీవసంబంధమైన స్క్రీనింగ్, ఇన్ సిలో అధ్యయనాలు చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధన కు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.శివకుమార్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ వెంకన్న పరిశోధన ఇండజోల్ ను కలిగి ఉన్న వినూత్న ట్రయాజోల్, టెట్రాజోల్ ఉత్పన్నాల సంశ్లేషణతో కూడుకుని, గణనీయమైన జీవసంబంధమైన కార్యకలాపాలను ప్రదర్శించినట్టు తెలియజేశారు. వాటిని ఔషధ రసాయన శాస్త్రంలో విలువైన స్కాఫోల్డ్ (పరంజా)లుగా చేసిందన్నారు. ఆయన అధ్యయనాలు క్వినోలోన్ ప్రత్యామ్నాయ ట్రయాజోల్ ఉత్పన్నాలు, నూతన ఆక్సాడియాజోల్-క్వినాజోలినోన్ అనలాగ్ లను కూడా అన్వేషించినట్టు తెలిపారు. వీటిలో కొన్ని ఎస్. న్యుమోనియాకు వ్యతిరేకంగా అద్భుతమైన యాంటీ బాక్టీరియల్ సామర్థ్యాన్ని, శక్తివంతమైన నిరోధక కార్యకలాపాలను చూపించాయన్నారు. ప్రొలిఫెరేటివ్ వ్యతిరేక ఏజెంట్లుగా వాటి సామర్థ్యాన్ని చాటినట్టు తెలియజేశారు. డాక్టర్ వెంకన్న సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. వాస్తవ ప్రపంచ ప్రభావంతో అత్యాధునిక పరిశోధనలను ప్రోత్సహించడంలో గీతం నిబద్ధతకు ఈ మైలురాయి నిదర్శనంగా నిలుస్తుందన్నారు.

## డిజిపిని కలిసిన ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు మొగుళ్ళ రాజి రెడ్డి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్రానికి నూతనంగా నియమితులైన డిజిపి బి. శివధర్ రెడ్డి ను సోమవారం ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగుళ్ళ రాజి రెడ్డి కలిశారు. అయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా డిజిపి బి. శివధర్ రెడ్డి కి దసరా మరియు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# పాంక్రియాటిక్ క్యాన్సర్ చికిత్సలో పెద్ద ముందడుగు



- రోబోటిక్ శస్త్రచికిత్సలతో మెరుగవుతున్న ఫలితాలు
- కుట్లు వేయడంలో మరింతగా కచ్చితత్వం
- గణనీయంగా తగ్గుతున్న కోలుకునే సమయం
- కిమ్స్ ఆస్పత్రిలో నిర్వహించిన సదస్సులో వైద్య నిపుణులు

హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : "పాంక్రియాటిక్ క్యాన్సర్ కేసులు ఇటీవలి కాలంలో గణనీయంగా పెరుగుతున్నాయి. ఒకప్పుడు పాంక్రియస్‌కు శస్త్రచికిత్స చేయాలంటే సవాళుతో కూడుకున్నది. కానీ, వైద్యశాస్త్రంలో ఎప్పటికప్పుడు కొత్త కొత్త టెక్నాలజీలు వస్తున్నాయి. పాంక్రియాటిక్ క్యాన్సర్‌కు కూడా అత్యాధునిక పద్ధతిలో రోబోటిక్ శస్త్రచికిత్సలు చేస్తున్నారు. దానివల్ల కుట్లు మరింత సున్నితంగా వేయగలగడంతో పాటు మెరుగైన ఫలితాలు వస్తున్నాయి. సర్జికల్ ఆంకాలజిస్టులు, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టులు అందరూ ఈ కొత్త పరిజ్ఞానం గురించి తెలుసుకుని రోగులకు మెరుగైన చికిత్సలు అందించడానికి కృషిచేయాలి. అందుకు ఇలాంటి సీఎంఈ (కంటిన్యువస్ మెడికల్ ఎడ్యుకేషన్) సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయి. కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఇలాంటి సదస్సులను నిర్వహిస్తూ వైద్యలోకానికి మెరుగైన విజ్ఞానాన్ని అందిస్తున్నందుకు మా వైద్య బృందానికి అభినందనలు" అని లికిమ్స్ ఆస్పత్రుల ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు అన్నారు.లి సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో నిర్వహించిన 'పాంక్రియాటిక్ క్యాన్సర్ 360' అనే సీఎంఈ సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సదస్సుకు హైదరాబాద్ నగరంలోని పలు ప్రధాన ఆస్పత్రులకు చెందిన ప్రఖ్యాత క్యాన్సర్ నిపుణులతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో సర్జికల్ ఆంకాలజిస్టులు, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా సదస్సుకు ఆర్గనైజింగ్ సెక్రటరీగా వ్యవహరించిన కిమ్స్ ఆస్పత్రి సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్, రోబోటిక్ పాంక్రియాటిక్ సర్జన్ డాక్టర్ మధు దేవరశెట్టి మాట్లాడుతూ,లి "మన శరీరంలో అత్యంత కీలకమైన అవయవాల్లో పాంక్రియాస్ (క్లోమం) ఒకటి. ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేస్తూ మధుమేహాన్ని అదుపులో ఉంచడమే కాక, ఆహారాన్ని విచ్ఛిన్నం చేసి జీర్ణక్రియకు దోహదం చేసే ఎంజైమ్‌లను కూడా ఉత్పత్తి చేస్తుంది. ఇంత కీలకమైన పాంక్రియాస్‌కు క్యాన్సర్ వస్తే ఇంతకుముందు శస్త్రచికిత్సలు చేయడం చాలా కష్టంగా ఉండేది. ఇప్పుడు ఓపెన్, ల్యాపోరోస్కోపిక్, రోబోటిక్ పద్ధతులు ఉన్నాయి. రోబోటిక్ పద్ధతి ఉపయోగించడం వల్ల రోగులకు మరింత మెరుగైన ఫలితాలు అందుతున్నాయి. పాంక్రియాస్‌కు శస్త్రచికిత్సలు చేయగలుగుతున్నాం. అందులో ఏర్పడిన క్యాన్సర్ కణితిని పూర్తిగా తొలగించి, కుట్లు వేయడం కూడా రోబోటిక్ శస్త్రచికిత్సలో సాధ్యమవుతోంది. అత్యంత కచ్చితత్వంతో కుట్లు వేయడం వల్ల అది పూర్తిగా అతుక్కుని, లీకేజీ బాగా తగ్గింది. దీనివల్ల ఐసీయూలో, హాస్పిటల్ లో రోగులు కోలుకోవడానికి పట్టే సమయం కూడా గణనీయంగా తగ్గిపోయింది. దీంతో వారు తమ విధులు, పనులు త్వరగా చేసుకోగలుగుతున్నారు. అంతేకాకుండా ఇతర చికిత్సలను సైతం తట్టుకోగలుగుతున్నారు. ఇంతకుముందు కంటే శస్త్రచికిత్సల తర్వాత రోగులు జీవించే కాలం కూడా గణనీయంగా పెరిగింది. ఇటువంటి సదస్సుల వల్ల ఒక ప్రోటోకాల్ పద్ధతిలో క్యాన్సర్ చికిత్సలు జరగుతున్నాయి దీంతో రోగులకు మెరుగైన ఫలితాలు వస్తున్నాయి" అని చెప్పారు.

అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఇన్ ఇండియా (ఏఎస్ఐ) సహకారంతో నిర్వహించిన ఈ సదస్సులో కిమ్స్ ఆస్పత్రి సీఈఓ డాక్టర్ అభినయ్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సంబిత్ సాహు, క్యాన్సర్ వైద్య నిపుణులు డా. ఎం. శ్రీనివాసులు, డా. టి. సుబ్రహ్మణ్యేశ్వరరావు, డా. కేవీవీఎన్ రాజు, డా. జగదీశ్వర్ గౌడ్, డా. నాగేంద్ర పర్వతనేని తదితర వైద్య ప్రముఖులు పాల్గొని, పాంక్రియాటిక్ క్యాన్సర్‌కు సంబంధించి చేసే చికిత్సల్లో వస్తున్న ఆధునిక మార్పుల గురించి, శస్త్రచికిత్సలో వైద్యులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సమగ్రంగా వివరించారు. ఈ సదస్సుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 250 మంది వరకు వైద్యులు హాజరయ్యారు.

## నూతన ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనం ప్రారంభోత్సవం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఎర్రమంజిల్‌లో నూతన ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ లతో కలిసి ప్రారంభించిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే పి విజయ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటు ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జనసేన పార్టీకి నూతన ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరికు శుభాకాంక్షలు తెలుపిన ప్రేమకుమార్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : జనసేన పార్టీకి నూతన జనరల్ సెక్రటరీగా నియమితులైన రామ్ తాళ్లూరి కు జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ కుకట్ పల్లి నియోజకవర్గం పార్టీ నాయకులతో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. జనసేన పార్టీ సిద్ధాంతంలను ప్రజలోకి తీసుకువెళ్లి తెలంగాణ రాష్ట్రంలో విస్తృతం నాయకులను సిద్దం చేయాలని ఆకాంక్షిస్తూ రామ్ తాళ్లూరి పార్టీ నాయకులతో అందరు కలిసికట్టుగా పని చేద్దామని ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ తెలియపరిచినారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన నాయకులు మండలి దయాకర్, కాకుమాను లక్ష్మణరావు, కొల్లా శంకర్, గడ్డం నాగరాజు కిషోర్, వేముల మహేష్, కలిగినీడు ప్రసాద్, పోలిబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, తదితరులు పాల్గొన్నారు.



కొండపి శ్రీవెంకట గణేష్ బాబుకు

## 'విశ్వకర్మ ఆర్ట్ ఫౌండేషన్ అవార్డు' ప్రదానం!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః డా.కే.ఎన్.ఆర్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ (విశాఖ) అధ్యక్షులు కొండపి శ్రీవెంకట గణేష్ బాబుకు 'విశ్వకర్మ పౌండేషన్' దసరా అవార్డును ప్రదానం చేసారు. దసరా పురస్కరించుకుని ఈ వేడుకను విశ్వకర్మ ఆర్ట్ ఫౌండేషన్ నిర్వహించారు. సత్కారం తో పాటు 'అభినందన అక్షర సుమమాలిక'ను అందించారు. ఈ సైటేషన్‌లో గణేష్‌బాబు సేవలను కొనియాడారు. పోలీస్ ఆఫీసర్స్ మెస్ వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిరికొండ మధుసూదనాచారి(తెలంగాణ తొలి శాసన సభాపతి,శాసన మండలి ప్రతిపక్ష నాయకులు ,ఎమ్మెల్సీ ) ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు-డా.కేఎం కిరణ్ కుమార్,చేపూరి జేవీ కుమార్, చింతాడ నరేంద్రకుమార్,ఇడికోజు వెంకటాచారి, పండూరు వీఆర్‌కే ప్రసాద్,డా.తుంపాల వెంకటేశ్వరరావు, బంగారు తాతారావు, పెంట శ్రీనివాస్ ఆచార్య లు ఈ అవార్డు వే డుకలో పాల్గొన్నారు.గణేష్‌బాబుతో పాటు మరో 11మంది ప్రతిభావంతులకు ఈ పురస్కారాలను అందించారు. కొండవి శ్రీవెంకట గణేష్‌బాబు తల్లిదండ్రుల నుండి పరోపకార గుణాన్ని వారసత్వంగా స్వీకరించారని విశ్వకర్మ ఫౌండేషన్ అభినందించింది. విద్య, వైద్య సహకారాన్ని అందిస్తూ సేవ చేస్తున్నారని,ఎందరికో గణేష్‌బాబు ప్రాణదాతగా ఉన్నారని పేర్కొన్నారు. విశ్వకర్మ సాహిత్యం, సంప్రదాయాల ప్రచారానికి, పుస్తక ప్రచురణలకు గణేష్‌బాబు ఆర్థికంగా సహకరించడాన్ని ఎమ్మెల్సీ సిరికొండ ప్రశంసించారు. ఉత్తరప్రదేశ్ డీజీపీ రామకృష్ణ స్వర్ణకార్ ఈ వేడుకలో అతిథిగా పాల్గొనడం విశేషం.తన సేవలకు గుర్తింపుగా విశ్వకర్మ ఫౌండేషన్ దసరా పురస్కారం ఇవ్వడం ఆనందంగా ఉందని, తాను ఎల్లప్పుడూ సమాజసేవలోనూ, విశ్వకర్మ ధర్మప్రచారంలోనూ ముందుంటానని గణేష్ బాబు పేర్కొన్నారు. సంతోషాన్ని వ్యక్తం చేసారు.

# శారదానగర్‌లో ఆకట్టుకున్న శ్రీ హనుమద్ భక్తి విజయం





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః శ్రీ దేవీ నవ రాత్రులను పురస్కరించుకొని వనస్థలిపురం భక్త సమాజం వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ వారి సహాయ సహకారంతో శారదానగర్ శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో శ్రీ హనుమద్ భక్తి విజయం పౌరాణిక పద్య నాటిక ప్రదర్శన జరిగింది. సెప్టెంబర్ 26వ తేదీ ఆదివారం సాయంత్రం జరిగిన పద్య నాటక ప్రదర్శన ఆహూతులను రంజింప చేసింది. నాటకంలో శ్రీ రాముడుగా ఏటూరి హరినాద్, ఆంజనేయుడుగా ఎ.యస్. రంగాచారి, శివుడుగా సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి, యయాతిఆ వి. సూర్యప్రకాష్, విశిష్టుడుగా వి.బి.జి తిలక్, శాంతిమతిగా శ్రీ మతి పి. హరిత, చిరంజీవులుగా పి. నేహన్, పి. చిన్మయి, విశ్వామిత్రుడుగా సిహెచ్. బాలనాగేశ్వర్‌రావులు నటించి ప్రేక్షక దేవుళ్లను మెప్పించారు. స్వర్గీయ తాండ్ర సుబ్రహ్మణ్యం మూల రచన చేసిన నాటక ప్రదర్శనకు రంగస్థల అనుసరణ, కూర్పు, దర్శకత్వం వి. సూర్యప్రకాష్ వహించగా నిర్వహణ సిహెచ్.వి.ఆర్.కె మూర్తి, సహకారం సిహెఛ్‌బిఎస్ రావులు అందించారు. హార్మోనియం ఎస్. భాస్కర్‌రావు, పి. మంగపతిరావులు, డోలక్ టి బ్రహ్మం, మేకప్ పరమేష్ అండ్ పార్టీ, వీడియో సురేష్, రంగోద్దీపనం నాగరాజు చేశారు. ఎల్. బుగ్గయ్య, వి.పి.కె బసవయ్యలు సహకారం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.

## అట్టహాసంగా అమ్మవారి ఊరేగింపు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: గొల్ల కొమురయ్య కాలనీలో ఆదివారం అమ్మవారి విగ్రహం ఊరేగింపు అట్టహాసంగా సాగింది. దేవి నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జోత్సవానికి హుస్సేన్ సాగర్‌కు తరలించారు. బ్యాండ్ మేళాల మధ్య ఆటపాటలతో ఈ ఊరేగింపు కనుల పండుగగా సాగింది. మోండా మార్కెట్ కూరగాయల హోల్‌సేల్ వ్యాపారుల సంఘం నాయకులు కోడూరు రాజు, ప్రీతం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ పెద్ద ఎత్తున స్థానికులు పాల్గొన్నారు. గొల్ల కొమురయ్య కాలనీ నుంచి ప్రారంభమైన ఈ ఊరేగింపు వివిధ ప్రాంతాల గుండా హుస్సేన్ సాగర్‌కు చేరుకుంది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఇ. చంద్రశేఖర్ లతో పాటు స్థానిక నాయకులు వేణు పవన్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మధురానగర్ సంక్షేమ సమితి 45వ ఆవిర్భావ దినోత్సవం

● నవ్వులు పూయించిన 'పాప దొరికింది' హాస్య నాటకం ● హాజరైన కార్పొరేటర్ దేదీప్య, హాస్య నటులు రేలంగి





వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: మధురానగర్ సంక్షేమ సమితి 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ మేరకు కాలనీ సామాజిక భవనం శ్రీ సాగి రామకృష్ణం రాజు హాలులో వేడుకలను సంక్షేమ సమితి వారు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ దేదీప్యరావు, ప్రముఖ హాస్య నటులు రేలంగి నరసింహారావు అతిథులుగా హాజరయ్యారు. ముందుగా సంస్థ ప్రస్తుత అధ్యక్షులు మనోహర్‌రావు మాట్లాడుతూ ఈరోజు మధురానగర్ కాలనీ, అదేవిధంగా కాలనీ సంక్షేమ సమితి ఇంతగా అభివృద్ధి చెందడానికి కృషిచేసిన పాత సభ్యులందరికీ సభా ముఖంగా కృతజ్ఞతలు తెలియజేశారు. నేడు మధురానగర్ కాలనీ నగరంలోనే ఒక మోడల్ కాలనీగా పేరుగాంచిందన్నారు. ఈ క్రమంలోనే నేడు ప్రతి సభ్యుడు సంస్థ అభివృద్ధిలో పాలుపంచుకుంటూ కార్యవర్గానికి సహకారాలు అందిస్తే సమిష్టిగా ఏ కార్యక్రమం అయినా సాధించగలమని దానికి సభ్యులు ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరమన్నారు. డివిజన్ కార్పొరేటర్ దేదీప్యరావు మాట్లాడుతూ దివంగత శాసన సభ్యులు మాగంటి గోపీనాథ్, తాను ఈ మధురానగర్ కాలనీకి కుటుంబ సభ్యులుగా భావించేవారమన్నారు. ఇప్పుడు కూడా మధురానగర్ కాలనీకి తాను ఆడపడుచునే అంటూ ముఖ్యంగా కొన్ని రోజులుగా తాగునీటి సమస్యలు కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారని, అదేవిధంగా వీధి దీపాల సమస్య కూడా తీవ్రంగా ఉందని, ఈ రెండు సమస్యలు ఒక వారం రోజుల్లో పరిష్కారం అయ్యేలా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు చేపడతామని సభా ముఖంగా హామీ ఇచ్చారు. అనంతరం రేలంగి నరసింహారావు మాట్లాడుతూ తాను 1990లో ఈ కాలనీకి వచ్చానని, అప్పటి కాలనీకి ఇప్పటి కాలనీకి ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. నేడు కాలనీలో కమ్యూనిటీ హాలు, జిమ్, లైబ్రరీ, సీనియర్ సిటిజెన్ హాలును కాలనీ వాసులకు అందుబాటులోకి సంక్షేమ సమితి వారు తమ అమూల్యమైన సేవలందిస్తున్నారనడంలో ఎంతమాత్రం అతిషయోక్తి లేదన్నారు. మున్ముందు సంక్షేమ సమితి మరిన్ని సేవలను సభ్యులకు అందించాలని కోరారు. కాగా సంక్షేమ సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆరాధన ఆర్ట్స్ అకాడమీ, గుంటూరు వారి సౌజన్యంలో ప్రదర్శించిన "పాప దొరికింది" అనే హాస్య నాటికతో హాలు ఆద్యంతమూ నవ్వులతో నిండిపోయింది. సంస్థ ప్రధాన కార్యదర్శి కోడే సాంబశివరావు, కోశాధికారి సుగుణ తదితర సభ్యుల పర్యవేక్షణలో అత్యంత వేడుకగా జరిగిన ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా అతిథులకు, కళాకారులకు సంస్థ సభ్యులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సంస్థ సంయుక్త కార్యదర్శి హనుమంతరావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమానికి సంక్షేమ సమితి సభ్యులు, పూర్వ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# భూగర్భ డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేయాలి : కార్పొరే టర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : పెండింగ్‌లో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరే టర్ శ్రవణ్ కోరారు. సోమవారం ఆయన, ఖైరతాబాద్ లోని మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సివరేజ్ బోర్డ్ లో డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్ శ్రీధర్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ వాజ్ పేయినగర్, చాణిక్య పురి సెక్షన్ లలో పెండింగ్ లో ఉన్నటువంటి భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభించాలని వీటికి తగిన నిధు లు మంజూరు చేయాలని కోరారు. చాలా రోజుల క్రితమే సంబంధిత పనులకు అంచ నాలను తయారు చేసి వాటర్ బోర్డు ప్రధాన కార్యాలయానికి పంపిం చామని ఆయన తెలిపారు. దీనికి స్పందించి న శ్రీధర్ మాట్లాడుతూ ఆ ప్రతి పాదనలను వెంటనే తన వద్దకు పంపాలని జలమండలి సైనిక్ పురి జనరల్ మేనేజర్ సునీల్ కుమార్ ను ఆదేశించారు. అదే విధంగా పలు చోట్ల సిల్ట్ ఎత్తివేత సరిగ్గా జరగడం లేదని తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పాడై పోయిన మ్యాన్ హెూల్స్ కు మరమ్మ త్తులు చేపట్టాలని కార్పొరేటర్, అధికారు లను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజిగిరి డివిజన్ నాయకులు నందు యాదవ్, వివేక్ తదితరులు పాల్గొన్నారు

# మంత్రనగరి మర్మాన్ని తెలిపిన 'మనో విహారి' కవిత్వం!!

## దినకరరావు కవిత్వానికి తెలుగు అనువాదం కస్తూరి రాజశేఖర్!!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : దినకరరావు పసుపులేటి రచించిన 'ఎకోస్ ఆఫ్ లైఫ్'ఆంగ్ల కవిత్వానికి తెలుగులో స్వేచ్ఛానువాదం చేసారు కవి కస్తూరి రాజశేఖర్.మొత్తం 108కవితలు122పేజీలు. ప్రతి కవితకు చిత్రరూపం ఉండటం విశేషం!దైవాన్ని మనుషుల్లో చూద్దామంటే భౌతిక విలువలు,జీవితాలు యాంత్రికం కదా!.దైవం దొరకదు. అందుకే ప్రకృతిలో అన్వేషించాడు కవి. కొండలు,గుట్టలు, చె ట్లు,చేమలు, సముద్రాలు,నదులు, సూర్యుడు, చంద్రుడు,నక్షత్రాలు, గాలి, నేల,నింగి.,వర్షాకాలం, శీతాకాలం, వసంతం..ఇలా రుతువుల్లో కవి దైవస్పర్శను తెలుసుకునేందుకు ప్రయిత్నించాడు.విస్మయం చెందాడు. దేవుని మర్మం ప్రకృతి సౌందర్యారాధనలో కవి వెదుకుతున్నాడు. గుట్టు తెలుసుకుంటున్నాడు. ఇంకా ప్రేయసి ప్రేమలోనూ, జీవితంలో ఎదురయ్యే ప్రతి మలుపులోనూ సుఖంలోనూ, దుఃఖంలోనూ వెదుకుతున్నాడు కవి. చివరికి జీవిత పరమార్థాన్ని , దైవం రహాస్యాన్ని ఆ మంత్రనగరి మర్మాన్ని కవి ఆవిష్కరించుకున్నాడు!!అనుభూతి చెందాడు. కవిత్వంగా వెలువరించాడు 'మనోవిహారి'కవిత్వంగా మన మందుకు తీసుకువచ్చాడు!!తన భావాలను గొప్ప కవిత్వంగా మధురంగా అందించారు కవి కస్తూరి రాజశేఖర్. ఆంగ్లమూలంలో ఉన్న కవిత్వానికి స్వేచ్ఛానువాదాన్ని అందించారు.1.దైవం, సృష్టి శీర్షికలో 23 కవితలు ఉన్నాయి.2.తొలిప్రేమ, అనుబంధం శీర్షికలో 23 కవితలు ఉన్నాయి.3.అన్వేషణ, వేదన శీర్షికలో13 కవితలు ఉన్నాయి.4.అనుభవం, విజ్ఞతలో 25కవితలు ఉన్నాయి. 5.వార్ధక్యం ,మరణంలో 24 కవితలు ఉన్నాయి.ప్రకృతి ఆద్యంతం అతడు ప్రత్యక్షం(పేజీ16)...సకల వేదాలు ఘోషించే నిదర్శనం కోసం..(పేజీ17) - అంటూ కవి పరితమపించడం మనం చూడవచ్చు.ధర్మ,కర్మ జీవనమే సుపథం -(పే21)అంటూ కవి ఈ మార్గాన్ని తెలుసుకున్నాడు.ప్రపంచం అతని చుట్టూ పరిభ్రమిస్తుంది.కానీ అతడు ఇరుసులో ఒంటరిగానే ఉంటాడు.ఆ నిస్వార్థ నిరామయునికి ,శక్తి చైతన్యస్ఫూర్తికి వందవందనాలు(పే23)-అంటాడు కవి!!తొలిప్రేమ, విరహం, ప్రేమసాఫల్యంపై కవిత్వాన్ని మురిపించాడు కవి.అరుణ కిరణాన్ని నీ చిర్నవ్వుగా వెలిగించి నీ ప్రేమతో నిండిన నా శ్వాసని శాశ్వితం చేసేస్తా(పేజీ41)-అంటూ ప్రేయసిపై ప్రేమను కురిపించాడు ఈ కవి.మరణం విడదీసే దాకా మనది ఒకటే మాట-ఒకటే బాట ,ఒకటే భావం -ఒకటే జీవితం(పే56)..అంటూ కవి ప్రేమలో తన్మయం చెందుతాడు.దేవతలంతా దిగివిచ్చి వరాల జల్లుతో నన్ను తడిపివేయనీ(61)..అని ప్రియుడు ప్రేయసికి హామీ ఇస్తున్నాడు 'నిను వీడనని'. ఎన్నెన్ని వేషాలు,జీవన తమాషాలు..ఏది నిజం? ఏది నైజం?..ముసుగుకి మూలానికి మధ్య పొర తె రమరుగవుతుంది.నావి కాని ముఖాలతో ఇప్పుడు 'నేను'అన్న నేను లేనే లేను(పేజీ76) -అంటూ కవి సత్యాన్వేషణలో ఉన్నతస్థాయికి చేరుకుంటాడు. జవం ,జీవం చివరి వరకూ కలలు కనటం వదలకు-నలుగురొక్కటై నవ్విపోదురు-నువ్వు మాత్రం వెరవకు(పేజీ79) -అంటూ కవి మనకు దిక్సూచిగా నిలుస్తున్నాడు.అజ్ఞానపు చీకట్లను చీల్చుకుంటూ -అనుభవాల సోపానాలు పేర్చుకుంటూ-అవకాశపు తివాచీలు పరుచుకుంటూ ఆటంకపు కంటకాన్ని విరుచుకుంటూ (పేజీ107)..జీవితాన్ని సాఫల్యం చేసుకోవాలని కవి సందేశ మిస్తున్నాడు!!కాలం ఎవరికీ బానిస కాదని, 'కల'గమనాన్ని కాలగమనంలో కలిపి వేస్తుందని (పేజీ124)-కవి జీవితసారాన్ని తెలుపుతున్నాడు.ముక్కుమూసుకుని తపస్సు కోసం ఎక్కడికో పోలేని మనకు మన చుట్టూ ఉన్న ప్రకృతిలో,జీవితంలోంచే దైవాన్ని చూడాలని,మంత్రనగరి మర్మాన్ని తెలుసుకోవాలని,జీవిత సత్యాలను అర్థం చేసుకుని బతుకుని ఆనందమయం చేసుకోవాలని, ప్రేయసి ప్రేమలో తరించాలని కవి తాత్వికత,ఆధ్యాత్మికత, ప్రణయం, సందేశాత్మక కవిత్వాన్ని అందించాడు. కవితాపాదాలన్నీ నిజంగా తియ్యని కవిత్వంలో ముంచి రాసినట్లు మనం అనుభూతి చెందుతాం!!

# ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న భక్తునికి సత్కారం



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప దేవాలయం అభివృద్ధికి తన వంతు సహాకారం అందిస్తున్న భక్తుడు బెల్లం కొండ సురేష్‌ను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు అధ్యక్ష్యులు లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ తన 18వ పడి మాలధారణ శుభ సందర్భంగా సురేష్ అయ్యప్ప దేవాలయం, అన్నప్రసాద భవనంతో పాటు అంజనేయ స్వామి, నవగ్రహ ఆలయాలకు తన సొంత ఖర్చుతో పేయింటిగ్ వేయించడానికి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ తరఫునా సోమవారం సురేష్‌ను శాలువాతో సత్కరించి తమ అభినందనలు తెలుపడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గోపాలకృష్ణ , బాలకృష్ణ , కాశీరావు, సత్యనారాయణ, గోవింద్, శ్రీను, శేఖర్, ఆలయ పూజారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్‌ను వినియోగించుకోండి

## వెంకటేష్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సీఎంఆర్ ఎఫ్ తో మెరుగైన వైద్య చికిత్స పొందే అవకాశం ఉన్నందునా నిరుపేదలు దీనిని సద్వినియో గం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ సూచించారు. గౌతంనగర్ డివిజన్ పరిధిలోని మిర్జాలగూడకు చెందిన బి.వెంకటరమణ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. బాధితుడు, వైద్య చికిత్స కోసం సహాయం చేయాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు ద్వారా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును ఆశ్రయించాడు. దీనికి ఆయన వెంటనే స్పందించి, మెరుగైన వైద్య చికిత్సకు సీఎం ఆర్‌ఎఫ్ కు దరఖాస్తు చేయించి, రిఫర్ చేశా రు. దీనిని పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధితుడికి సీఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ 60 వేలు మంజూ రు చేశారు. సంబంధిత సీఎంఆర్‌ఎఫ్ చెక్ ను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు సోమవారం వెంకటేష్ యాదవ్ చేతుల మీదుగా బాధితుడి కుటుం బీకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పివి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# బౌద్ధనగర్‌లో ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని బౌద్ధనగర్‌లో ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారు. ఎల్. నారాయణ నగర్ నేతాజీ స్కూల్ పక్కన పరిమితులు మంచి నిర్మాణాలు కొనసాగిస్తున్నారని స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు ఈ నిర్మాణం పై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## 37 లక్షల స్టేట్ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్‌తో అభివృద్ధి పనులు ప్రారంభం : ఎమ్మెల్యే శ్రీగణేష్







హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో: నియోజకవర్గంలోని వార్డు 4 %ూ×జ% కాలనీలో 30 లక్షల రూపాయలతో కమ్యూనిటీ హాల్,సుమారు 7 లక్షల రూపాయలతో బోర్ వెల్ పనులను కాలనీ వాసులు, నాయకులతో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించినారు.పనుల ప్రారంభం అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు, ఇంఛార్జ్ మంత్రి వర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గార్ల ప్రోత్సాహం, సహకారంతో నియోజకవర్గానికి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని చెప్పారు.నియోజకవర్గంలో మంచినీటి ఎద్దడితో ప్రజలు ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశంతో ఎక్కడికక్కడ బోర్ వెల్ లను వేయిస్తున్నామని,అలాగే కాలనీ వాసులు ఫంక్షన్ లను, మీటింగ్ లను పెట్టుకోడానికి కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు.ఎన్నో ఏళ్ళ నుంచి పరిష్కారానికి నోచుకోని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి చేస్తున్నామని కావున ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని,ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ కిషన్ రావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యనారాయణ, సురేఖ, వెంకటేష్, టెంపుల్ కమిటీ చైర్మన్ సాంబశివ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న శ్రీ దేవి దివ్యనామామృత గానం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః శ్రీమతి వడ్డీ వరలక్ష్మి శివ శంకర్ రావు స్మారక (కళా ) సేవా సంస్థ వారి చే తెలంగాణ సంగీత నాటక అకాడమీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మూడు రోజుల బతుకమ్మ సంబరాల సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా రవీంద్రభారతిలో శ్రీ దేవి దివ్యనామామృత గానం కార్యక్రమం జరిగింది. నగరంలోని రవీంద్రభారతిలో ఈ నెల 1వ తేదీ సాయంత్రం జరిగిన కార్యక్రమంలో భజన సామ్రాట్, సంగీత శిరోమణి డా. ఎన్.సి వెంకట్‌గురుస్వామి ఆలపించిన గానం ఆహుతులను అలరించింది. జనరంజకంగా సాగిన ఈ కార్యక్రమానికి సహా గాయకులుగా శ్రీ మతి వడ్డీ ప్రమీల ప్రకాష్, చందు, శ్రీమతి పి. సంధ్య, శ్రీమతి జ్యోతిర్మయి, వి.బి.జి తిలక్, శ్రీ మతి పి.ఎ.ఎస్.వి హరితలు వ్యహరించగా, వి. సూర్యప్రకాష్, సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి, సిహెచ్.బి.ఎన్. రావు లు సహకారం అందించారు. కీ బోర్డు రిషికుమార్, తబల టి. రాజు, ప్యాడ్సు ఎన్. కృష్ణలు అందించడంతో కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది.

## ప్రజాస్వామ్య విలువలు కాపాడుకుందాం : జగదీశ్వర్ గౌడ్




కొండాపూర్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, పార్లమెంట్ సభ్యుడు రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు వోట్ చోరీ సంతకాల సేకరణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని సంతకాలను సేకరించాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వోట్ చోరీ సంతకాల సేకరణపై సమావేశం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రజాస్వామ్య పరిరక్షణకు నిదర్శనంగా దేశవ్యాప్తంగా వోట్ చోరీ వ్యతిరేక కార్యక్రమంను కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తోందని, అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగుతున్నామని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని అన్నారు. ప్రతి ఓటు పవిత్రమైనదని, ప్రజల హక్కులను హరించే ఓటు చోరీ వంటి చర్యలను అరికట్టాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడాలంటే ఓటు హక్కు కాపాడబడాలని, ప్రతి పౌరుడు తన ఓటును స్వేచ్ఛగా వినియోగించే హక్కు కలిగి ఉన్నాడని, ప్రజల్లో అవగాహన కల్పించే ర్యాలీలు, చర్చావేదికలు, బహిరంగ సభల ద్వారా ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని, ప్రజల ఓటు విలువను మోసం చేసే ఏ చర్యకూ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకంగా పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళా నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శిక్షణకే ప్రాధాన్యం - అవధూత్ సాథే ట్రేడింగ్

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: గత కొన్ని రోజులుగా వస్తున్న వివిధ విచారణలకు స్పందనగా అవధూత్ సాథే ట్రేడింగ్ అకాడమి (అస్త) ఒక ప్రకటన విడుదల చేసింది. సంస్థ తమ విద్యార్థులు మరియు కమ్యూనిటీ నెట్వర్క్‌కు పూర్తి పారదర్శకతనందించడం లక్ష్యమని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా అకాడమి ప్రతినిధులు మాట్లాడుతూ మేము సెబి మార్గదర్శకాలను గౌరవిస్తూ, అవసరమైన సహకారం అందించడానికి కట్టుబడి ఉన్నాము. అత్యుత్తమ ప్రమాణాలు , పారదర్శకతను పాటిస్తూ, సెబి సూచనలను స్వాగతిస్తున్నాము" అని తెలిపారు. అపోహలకు స్పష్టత: అవధూత్ సాథే ట్రేడింగ్ అకాడమి ఒక శిక్షణ సంస్థ మాత్రమే వ్యక్తిగత పెట్టుబడి సలహాలు ఇవ్వడం జరగదు, ఫిన్‌ఫ్లుయెన్సర్‌లుగా వ్యవహరించడం, పరిశోధన నివేదికలు లేదా స్టాక్ సిఫారసులు ప్రచారం చేయడం జరగదు. వాణిజ్య చిట్కాలు, స్టాక్ కాల్స్ లేదా హామీ ఇచ్చిన రాబడులు ఇవ్వడం జరగదు. అస్త ప్రతినిధుల ప్రకారం మా దృష్టి ఎప్పుడూ నిర్మాణాత్మక శిక్షణా కార్యక్రమాల ద్వారా స్వతంత్ర వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులను అభివృద్ధి చేయడంపైనే ఉంటుంది. మా శిక్షణలు విద్యార్థులలో విశ్లేషణ, నిర్ణయాలు తీసుకునే నైపుణ్యం, క్రమశిక్షణ మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి రూపుదిద్దబడ్డాయి.

## నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటా : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్ మేజర్ న్యూస్ : నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించేందుకు తన వంతు సాయశక్తుల కృషి చేస్తానని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు తదితరులు దసరా పండగ పర్వదినం సందర్భంగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు.



## అరుదైన తాళపత్ర గ్రంథం కాలేజీకి అందజేత



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ నివాసి పిన్నోజు మరలా చారి అనే వ్యక్తి సోమవారం 120 ఏళ్ల తాళపత్ర గ్రంధాన్ని హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర శాఖ, గ్రంథాలయానికి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా మల్లాచారి మాట్లాడుతూ ఈ గ్రంథాన్ని సుమారు 20 ఏళ్ల కింద తన మామగారైన బ్రహ్మాచారి నుంచి పొందినట్టు తెలిపారు. ఆయన మామగారు కూడా ఆ గ్రంథాన్ని ఆయన తండ్రి నుంచి సంపాదించారని వెల్లడించారు. మల్లా చారి గోల్డ్ వర్క్, జ్యోతిష్యుడు కాగా ఆయన స్వస్థలం ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఉరుమట్ల గ్రామం అని తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ సురేష్ బాబు మాట్లాడుతూ ఈ గ్రంథాన్ని స్వీకరించి, చరిత్ర విభాగం దీనిపై అధ్యయనం చేసి జాగ్రత్తగా సంరక్షించాలని ఆదేశించారు. గ్రంథాన్ని అందజేసిన మల్లాచారిని అభినందించి, సత్కరించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ దుర్గాప్రసాద్, చరిత్ర శాఖ గంగాధర్, అధ్యాపకులు వెంకటేశ్వర్లు, యాదగిరి రెడ్డి, అనిత, మహబూబ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణను కలిసి దసరా పండుగ శుభకాంక్షలు తెలిపిన నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః దసరా పండుగను పురస్కరించుకుని సోమవారం నాంపల్లిలోని హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కార్యాలయంలో ప్రత్యేకంగా హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణను, తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణ, పెన్షన్ పేమెంట్ జాయింట్ డైరెక్టర్ యూనిట్ అధ్యక్షులు బండమీద నర్సింగ్,వి.ఆర్.ఓ. అసోసియేషన్ నేత కడుమూరి చంద్రయ్య,ఉపేందర్‌రావు,కొంపల్లి విజయారావు,పాక రాజులు మర్యాద పూర్వకంగా ఆర్డీవో కె. రామకృష్ణనుకల్సి శాలువాకప్పి ఘనంగా సత్కరించి, దసరా పండుగ శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ డివిజన్ ఆర్డీవోగా కె.రామకృష్ణగారు డివిజన్‌లో నెలకున్న రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించి,ప్రజలకు తమవంతు కృషిచేస్తున్నారని వారు తెలిపారు.

# ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు





హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో: మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మిత్రుల మధ్య ఘనంగా జరిగాయి. సోమవారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తన పుట్టినరోజు సందర్భంగా సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. ఆలయ ఆవరణలో పార్టీ నాయకులు, ఆలయ మాజీ సభ్యుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు తులభారం నిర్వహించారు. తదనంతరం ఆలయం బయట ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారీ కేక్ ను కట్ చేశారు. కార్యక్రమానికి సనత్ నగర్ నియోజకవర్గంతో పాటు నగరంలో ని వివిధ ప్రాంతాలు, ఇతర జిల్లాల నుండి వచ్చిన పార్టీ నాయకులు, అభిమానులు, మిత్రులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను పూలమాలలు, శాలువాలు, పుష్పగుచ్చాలతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా పద్మారావు నగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రూపొందించిన తలసాని శ్రీనివాస్ జీవిత నేపథ్యం, రాజకీయ ప్రస్థానం, సాధించిన విజయాలను వివరించే డాక్యుమెంటరీ ని ప్రదర్శించారు. అదేవిధంగా బేగంపేట డివిజన్ కు చెందిన నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో వికలాంగులకు ట్రై సైకిళ్లను అందజేశారు. కార్వాన్ కు చెందిన నాయకుడు శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ పూలమాలను క్రేన్ సాయంతో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు అలంకరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ లు టి. మహేశ్వరి, కుర్మ హేమలత, మాజీ కార్పొరేటర్ లు అత్తిలి అరుణ గౌడ్, అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, కె. కిరణ్మయి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ లు దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, గజ్జెల నగేష్, నాంపల్లి నియోజకవర్గ ఇంచార్జి ఆనంద్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, కొలన్ బాల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, శ్రీహరి, కె.కిషోర్ కుమార్, నాగులు, ఏసూరి మహేష్, లక్ష్మీపతి, మహేష్ యాదవ్, ప్రేమ్, బాలరాజ్ యాదవ్, శైలేందర్, సాగర్ ముదిరాజ్, ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, శేఖర్, కుమార్ యాదవ్, రామ్ నివాస్ బన్సాల్, పీయూష్ గుప్తా, మహేందర్, ఆనంద్ పాటిల్, చంద్ర ప్రకాష్, గణేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎన్ఆర్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణి

## పేదలకు సహాయం అందించడంలో ఎల్లవేళలా ముందుంటా : పిట్టల నాగరాజు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పేదలకు సహాయం అందించడంలో తాను ఎల్లవేళలా ముందుంటానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పిట్టల నాగరాజు (పీఎన్ ఆర్) అన్నారు. సోమవారం ఆయన తన స్వంత డబ్బు రూ 10,000 ల ఖర్చుతో ఓ నిరుపేద మహిళకు అవసరమైన నిత్యావసర సరుకులను పంపి ణీ చేశారు. ఈ సందర్భంగా పిట్టల నాగరాజు మాట్లాడుతూ...వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని వాజ్ పేయినగర్ లో నివాసం ఉంటున్న లలితా అనే నిరుపేద మహిళ కుమారుడైన మురళి ఇటీవల అనారోగ్యంతో మరణించడం బాధాకరమన్నార. ఈ విష యం కొద్దిగా ఆలస్యంగా తెలుసుకున్న నేను ఎంతో బాధతో బాధితురాలును పరామర్శిం చి, హిందూ సంప్రదాయం ప్రకారం ఆమెకు 11 రోజులకు సరిపడే నిత్యావసర సరుకులై న బియ్యం, పప్పు, నూనె తదితరమైనవి 10,000 రూపాయలతో కొనివ్వడం జరిగిం దన్నారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాలతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించానని చెప్పా రు. హన్మంతన్న ఆశీర్వాదంతో వారి కుటుం బానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు తోడుగా ఉంటుందన్నారు. ఆర్థికంగానే కాకుండా కుటుంబ మంచి చెడులు కూడా తాను



చూసుకుంటానని ఆయన హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పీఎన్ ఆర్ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# బిజెపి విజయం కోసం ప్రతి కార్యకర్త పని చేయాలి : శ్రీనివాస్ రెడ్డి



కొండాపూర్ , మేజర్ న్యూస్ : రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీ సంస్థాగత కమిటీలపై దృష్టి సారించాలని రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి సూచించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ తగ్గింపుపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ, పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నియోజకవర్గ ఇంచార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మసీదు బండ కార్యాలయంలో డివిజన్ కమిటీలు, మోర్చా కమిటీలు, బూత్ కమిటీలు, శక్తి కేంద్రాల ఏర్పాటు, పూర్తి స్థితిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతం దిశగా ప్రతి బూత్ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయడం అత్యంత ప్రాధాన్యతతో జరగాలన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని, శక్తి కేంద్రాల ద్వారా ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న కేంద్ర పథకాల సమాచారాన్ని చేరవేయడం, కొత్త ఓటర్లను ఆకర్షించడం, ప్రతి డివిజన్‌లో సక్రమమైన సమ న్వయంతో పని చేయడం అవసరమని అన్నారు. ప్రతి బాధ్యతదా రుడు సమయానికి లక్ష్యా లను చేరుకోవాలని, పార్టీ విస్తరణ కోసం క్రమబద్ధమైన ప్రణాళికతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ యాదవ్, మూల అనిల్ గౌడ్, ఉపాధ్యక్షురాలు స్రవంతి, కార్యదర్శులు దుర్గాప్రసాద్, మాణిక్ రావు, కోశాధికారి కృష్ణంరాజు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేక్షకులను అలరించిన శ్రీ కృష్ణ కుచేల



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః శ్రీ దేవీ శరన్నవ రాత్రోత్సవాలను పురస్కరించుకొని చింతలపాటి సోమరాజు సాంస్కృతిక సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ వారి సహాయ సహకారాలతో నిర్వహించిన శ్రీ కృష్ణ కుచేల నాటక ప్రదర్శన నాటక ప్రియులు, కళాకారులను ఆకట్టుకుంది. శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయం ముషిరాబాద్‌లో సెప్టెంబర్ 27వ తేదీన జరిగిన ఈ నాటకంలో శ్రీ కృష్ణుడుగా లహరి, రుక్మిణిగా డా. మయూఖ, కుచేలుడుగా డా. శూలపాణి, వామాక్షిగా గాయత్రి, ద్వారపాలకుడుగా రాఘవేంద్రశర్మలు నటించి ప్రేక్షక లోకాన్ని రంజింప చేశారు. నాటకానికి మేకప్ బాపనపల్లి పరమేష్, సంగీత సహకారం రామక్రిష్ణ అందించారు. రంగాలంకరణ హిమబిందు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కళాకారులను ఘనంగా సన్మానించారు.

# ప్రజల సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణ

## సిఐ వెంకటేశ్వర్లు




నిజాంపేట్ మేజర్ న్యూస్ : అన్ని వర్గాల ప్రజల సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణలో సఫలీకృతం అవుతామని జగద్గిరిగుట్ట సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం టిఆర్ఎస్ పార్టీ ఫౌండర్ మాచర్ల భద్రయ్య సిఐ వెంకటేశ్వర్లను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పోలీస్ శాఖలో చేపట్టిన అనేక సంస్కరణలు, పోలీసింగ్, అన్ని శాఖలతో సమన్వయం ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, నగర్ బస్తీ అధ్యక్షులు కొత్వాల్ నాగార్జున అలియాస్ మధు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ క్యాంటీన్లలో రుచికరమైన అల్పాహారం

## ఎమ్మెల్యే గాంధీ



గచ్చిబౌలి, మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టెలికాం నగర్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ లో 5 రూపాయలకే ఆల్పాహారం పథకాన్ని జోనల్ కమిషనర్ హేమంత్ బొర?డే, డీసి ప్రశాంతి, ఏ ఎం ఓ హెచ్ శ్రీకాంత్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గాంధీ మాట్లాడుతూ ఇందిరమ్మ క్యాంటీన్లలో రుచికరమైన అల్పాహారం కూడా అందుబాటులోకి రానుందని, పేదలు ఉదయం పూట ఆకలితో ఉండకూడదు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో ఈ పథకం ప్రవేశపెట్టడం జరిగిదన్నారు. ప్రతిరోజూ ఉదయం 7 నుంచి 10 గంటల వరకు ఇడ్లీ, పూరీ, వడ, ఉప్మా, పొంగల్ వంటి అల్పాహారాలను ప్రజలకు అందించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ శిరీష, నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణ, కార్యకర్తలు, కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.



# పార్కును అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన డాక్యుమెంట్లను వెంటనే రద్దు చేయాలి

### వినియోగంలో ఉన్న పార్కును కబ్జా చేసేందుకు ప్రయత్నించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

### అధికారులకు విన్నవించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీపురం కాలనీలో వినియోగంలో ఉన్న శ్రీ ఛత్రపతి శివాజీ పార్కును అక్రమంగా కొంతమంది ప్రైవేట వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆరోపించారు. ఈ మేరకు సోమవారం కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, ఫేస్-1 ప్రసిడెంట్ ముత్యంరావు, జనరల్ సెక్రటరీ నారాయణరెడ్డి, ఫేస్-2 ప్రసిడెంట్ శ్రీధర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ విఠల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు సికిందర్‌రెడ్డిలతో కలిసి వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్, జిహెచ్ఎంసి అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ పార్కును ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని ప్రశ్నించారఉ. అక్రమ దారిలో కోర్టులను కూడా తప్పుదోవ పట్టించి ఈ తంతును జరిపారని పేర్కొన్నారు. 50 కోట్ల రూపాయల విలువైన భూమిని కబ్జా చేయడానికి ప్లాన్ చేశారని, తాము ఉండగా అది జరుగనివ్వమని ఈ సందర్భంగా కార్పోరేటర్ హెచ్చరించారు. శ్రీపురం కాలనీలో సుమారు 20 వరకు అక్రమ రిజిస్ట్రేషన్‌లు జరిగినట్లు తమదృష్టికి వచ్చిందన్నారు. దీనిపై పూర్తి విచారణ జరిగేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోతామని కార్పోరేటర్ తెలిపారు. జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు రంగంలోకి దిగి ఈ అక్రమ రిజిస్ట్రేషన్‌ల తంతుపై సమగ్ర నివేదిక తయారు చేసి రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు అందివ్వాలని కోరారు. అక్రమ రిజిస్ట్రేషన్ల డాక్యుమెంట్లు రద్దు చేసే వరకు విశ్రమించే ప్రసక్తే లేదన్నారు.

## అన్నదానం..తలసాని పుట్టినరోజు వేడుక



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, జన్మదిన సందర్భంగా బాగ్ లింగం పల్లి లోని సుందరయ్య పార్క్ దగ్గర సీనియర్ నాయకుడు, ఆర్ వివేక్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్, అన్నదానం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముషీరాబాద్ శాసనసభ్యులు శ్రీ ముఠాగోపాల్. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాజకీయాల్లో శ్రమశీలి, ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసే నాయకునిగా ప్రసిద్ధి చెందారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వాటి పరిష్కారానికి కృషి చేసే నిబద్ధత ఆయనలో ఎల్లప్పుడూ కనిపిస్తుంది. అభివృద్ధి పట్ల దృఢమైన కట్టుబాటు, సామాజిక సేవలో నిరంతర ప్రయత్నం ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో యువ నాయకుడు ముఠా జయసింహ, రాష్ట్ర నాయకుడు ఎం.ఎన్ శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, వెంకటకృష్ణ (బబ్లు) ముచ్చుకుర్తి ప్రభాకర్, రజినికాంత్ గౌడ్, నర్సింగరావు, అస్లాం, అయిలినేని కిషన్ రావు, కూరగాయల శ్రీనివాస్, రాజు, హరినాథ్, బాబు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మలైకా అరోరా ర్యాంప్ వాక్‌తో మెరిసిన "డెక్కన్ డెర్బీ 2025"



సోమాజిగూడ/మేజర్ న్యూస్: రేస్2విన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ రేస్ క్లబ్‌లో నిర్వహించిన డెక్కన్ డెర్బీ 2025 ఫ్యాషన్ మరియు రేసింగ్ మేళవింపుతో మెరిసింది. ప్రముఖ డిజైనర్ జంట రోహిత్ గాంధీ %-% రాహుల్ ఖన్నా తమ కొత్త కలెక్షన్ లి"ఫ్యాషన్ ఇన్ ఇట్స్ ప్యూరెస్ట్ ఫార్మ్"లిను ఆవిష్కరించగా, మలైకా అరోరా షోస్టాపర్‌గా ర్యాంప్‌పై ఆకట్టుకున్నారు. ఈ వేడుకలో అర్జున్ బజ్వా, రెజీనా కసాండ్రా, అవంతిక మిశ్రా, రోహిత్ ఖండేల్వాల్ తదితరులు పాల్గొని సాయంత్రం గ్లామర్‌ను పెంచారు. రేస్2విన్ ఫౌండేషన్ స్థాపకుడు వై. గోపి రావు ఫౌండేషన్ చేపడుతున్న గుర్రాల సంక్షేమం, ప్రాథమిక విద్య, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలపై తన దృష్టిని వెల్లడించారు."డెక్కన్ డెర్బీ 2025" రేసింగ్, ఫ్యాషన్, సేవాతత్పరత ఆల్ ఇన్ వన్ ప్లాట్లిఫారం గా నిలిచి , హైదరాబాద్ సాంస్కృతిక క్యాలెండర్‌లో మరో మైలురాయిగా నిలిచిందన్నారు.

# మైనారిటీ అధ్యక్షులు సర్దార్ కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



కొంపల్లి మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ మేరకు సోమవారం బోరబండ డివిజన్ లోని ఎస్.ఆర్.టి నగర్ లో గల బిఆర్ఎస్ పార్టీ బోరబండ డివిజన్ మైనార్టీ అధ్యక్షులు, దివంగత నేత సర్దార్ కుటుంబాన్ని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బిఆర్ఎస్ ఎల్పీ విప్, బోరబండ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంటరీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డిలు పరామర్శించారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణంలో భాగంగా మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బోరబండ డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కొరకు పాటుపడిన సర్దార్ ఇంటి నిర్మాణం చేపడుతుంటే కాంగ్రెస్ నాయకులు సర్దార్ ఎదుగుదలను చూసి ఓర్వలేక కక్షపూరితంగా వ్యవహరించి ఇంటి నిర్మాణాన్ని కూల్చివేయించడంతో తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్యకు పాల్పడ్డారని అన్నారు. సర్దార్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ చట్టాల ఏర్పాటుకు సిద్ధం కావడం న్యాయవాదుల విజయం

## లాయర్స్ ఫోరం అధ్యక్షుడు, హై కోర్టు న్యాయవాది నర్రి స్వామి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃన్యాయవాదులకు రక్షణ చట్టాల ఏర్పాటు కోసం ఉద్యమిస్తున్న తమ పోరాటాలకు స్పందించిన కేంద్ర ప్రభుత్వం రక్షణ చట్టాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించడం సంతోషకరమని లాయర్స్ ఫోరం అధ్యక్షుడు, హై కోర్టు న్యాయవాది అన్నారు. గజ్వేల్ పట్టణ కేంద్రంలోని ప్రధాన కోర్టు ఆవరణలో గజ్వేల్ అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పందరితో కలిసి నర్రి స్వామి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బార్ అసోసియేషన్స్ తిరుగుతూ న్యాయవాదులకు రక్షణ చట్టాల ఏర్పాటు కోసం ఉద్యమించామని, న్యాయవాదుల పోరాటానికి స్పందించిన కేంద్రం చట్టాల ఏర్పాటుకు కృషి చేయడం సంతోషదాయకమన్నారు. రాబోయే బార్ కౌన్సిల్ ఎన్నికలలో న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేయడం కోసం బార్ కౌన్సిల్ మెంబర్‌గా పోటీ చేస్తున్నానని, న్యాయవాదులంతా తమ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటును తనకు వేసి గెలపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చెన్‌రాజ్ పండరి, జనరల్ సెక్రటరీ బింగి భాస్కర్, న్యాయవాదులు బాలక్రిష్ణ, కనకయ్య, నర్సింహులు, రామక్రిష్ణ, నరసింహాచారి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పు శుభపరిణామం

## -పీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు శుభ పరిణామని పీసీసీ ఉపాధ్యక్షురాలు,సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ తెలిపారు.ఈ విషయమై ఆమె సోమవారం మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేయడాన్ని స్వాగతించారు.రాబోయే రోజుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అన్ని మార్గాల్లో పోరాటాలు చేసి సాధిస్తుందని చేశారు.ఈ అంశంలో ఇప్పటికే ప్రభుత్వం మూడు చట్టాలు,ఒక ఆర్డినెన్స్,ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసింద న్నారు.ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,పీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ బీసీ రిజర్వేషన్లు అమలు కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మరోవైపు బీసీ రిజర్వేషన్ల అంశంలో ఈ నెల 8వ తేదీన హైకోర్టులో కూడా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నామని తెలిపారు.బీసీలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్లు అమలవడానికి అన్ని వర్గాలు ప్రభుత్వానికి సహకరించాలని డాక్టర్ కోట నీలిమ ఈ సందర్భంగా కోరారు.

### ఎయిర్‌టెల్ బిజినెస్‌కి ఐఆర్ఎస్ఓసీ నుంచి బహువర్షాల ఒప్పందం

#### భారతీయ రైల్వే డిజిటల్ నెట్‌వర్క్‌కు కేంద్రీకృత సైబర్ రక్షణ

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఎయిర్‌టెల్ బిజినెస్‌కి భారతీయ రైల్వే సెక్యూరిటీ ఆపరేషన్స్ సెంటర్ (ఇర్సో సి) ద్వారా బహువర్షాల ఒప్పందం లభించింది. ఈ ఒప్పందం క్రింద ఎయిర్‌టెల్ కొత్త, బహుస్థర (మల్టీ -లేయర్డ్) , ఏఐ ఆధారిత సైబర్ సెక్యూరిటీ వ్యవస్థను రూపుదిద్ది, సంవత్సరంలో 365 రోజులు, రోజుకు 24 గంటలు భారతీయ రైల్వే డిజిటల్ నెట్‌వర్క్ నిర్వహణను చేపడుతుంది.

కీలక అంశాలు ు ఈ వ్యవస్థ ఎందుకు ముఖ్యమో ఎయిర్‌టెల్ రూపొందించే సెక్యూర్ వ్యవస్థ రైల్వే డిజిటల్ సేవలను (టికెట్ బుకింగ్, ఆన్‌లైన్ చెల్లింపులు, రైలు ట్రాకింగ్, సిగ్నలింగ్, సరుకు రవాణా సంబంధిత డేటా మొదలైనవి) సైబర్ ముప్పుల నుంచి రక్షిస్తుంది. ఈ వ్యవస్థ ద్వారా 1 బిలియన్ (100 కోట్ల) కన్నా ఎక్కువ మంది ప్రయోజనాలు పొందగలరని సంస్థ అంచనా వేశింది. భారతీయ రైల్వే రోజుకు 13,000కిపైగా రైళ్లు నడిపి 2 కోట్లు ఎలా అయినా ప్రయాణికులకు సేవలు అందిస్తుందిబీ ప్రతి సంవత్సరం సుమారు 1.5 బిలియన్ టన్నుల సరుకు రవాణా జరుగుతుంది . ఇలాంటి విస్తృత వ్యవస్థలో డేటా భద్రత అత్యవసరం. దిలీప్ కుమార్, ఈడీఐపీ %-%రైల్వే బోర్డు మాట్లాడుతూ ప్రస్తుతం రైల్వే కార్యకలాపాలు, నిర్వహణ, ఉత్పత్తి వనరుల కొనుగోళ్లలో డిజిటల్ సమాచారం సమాచార సాంకేతికతలపై ఆధారపడటం భారీగా పెరిగింది. అలాంటి పరిస్థితిలో సైబర్ భద్రత అత్యంత అవసరమైంది.

## తాగి బస్సును నడిపిన డ్రైవర్‌ను అరెస్టు చేసిన గాంధీనగర్ ట్రాఫిక్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః శ్రీబాలాజీ ట్రావెల్స్‌కు చెందిన ఎపి-28 టిబి-3193గల బస్సులో 30 మంది ప్రయాణికులను ఏక్కించుకుని. మద్యం సేవించి బస్సును నడుపుతున్న డ్రైవర్ జె. యాదగిరిని డ్రంగ్ అండ్ డ్రైవ్‌లో సోమవారం లోయర్ ట్యాంక్‌బాండ్‌లోని శ్రీకట్ట మైసమ్మ దేవాలయం ప్రాంతంలో గాంధీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పి. వెంకట లక్ష్మి ఆధ్వర్యంలో బస్సును ఆపి,డ్రైవర్‌కు పరీక్షలు నిర్వహించగా, మద్యం సేవించినట్లు రుజువు కావడంతో, ట్రాఫిక్ పోలీసులు అతన్ని ఆదుపులోకి తీసుకుని,రిమాండ్‌కు తరలించినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పి. వెంకట లక్ష్మి తెలిపారు.

### తల్లోజు ఆచారిని మర్యాద పూర్వకంగా కలిసిన కౌలె జగన్నాదం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, బిజెపి విశ్వకర్మ కౌషల్ కో కన్వీనర్ కౌలె జగన్నాదం సోమవారం బిజెపి సీనియర్ నాయకులు తల్లోజు ఆచారిని మర్యాద పూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆచారిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమలో పటాన్‌చెరు బిజెపి నాయకులు కంజర్ల కృష్ణమూర్తి, సునంద తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయబద్ధంగా విజయదశమి ఉత్సవం







మల్కాజిగిరి,మేజర్ న్యూస్ : రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తా సమీపంలోని గాంధీ పార్క్ లో విజయదశమి ఉత్సవం సంప్రదాయబద్ధంగా, ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిష నల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, మహంకాళి మంది రం అధ్యక్షులు ముదిగొండ సుధాకర్, వక్తగా ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంచ సహ కార్య వాహ జి.ఉప్పలంచ మల్లికార్జున్ హజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ...రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శతాబ్ది ఉత్సవాల పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రామాయణ మహాభారతంలో జరిగిన సంఘటనలు విజయదశమి విశిష్టతను వివరించారు. ఆర్ఎస్ఎస్ సంఘం ఈ వంద సంవత్సరాల్లో చేసిన సమాజసేవా కార్యక్ర మాల గురించి వక్తలు చెప్పారు. డాక్టర్ కేశవరావు బలిరాం పంత్ హెడ్గేవార్ 1925 లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘాన్ని స్థాపించారని, ఆనాటి నుండి నేటి వరకు ఈ 100 సంవత్సరాలుగా సమాజంలో సంఘశక్తి కలియుగే అని చెప్పి, సమాజం ద్వారానే ఈ దేశం మళ్ళీ ఆ విశ్వగురు స్థానంలోకి వెళ్తుం దని డాక్టర్ జి ఆనాడే చెప్పారన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సమాజంలో పంచ పరివర్తన అనే మంత్రంతో ముందుకు వెళుతుందన్నారు. కుటుంబ ప్రబోధన్, సమరసత, పర్యావరణం,స్వదేశీ, పౌర విధులు ఇలా ఐదు రకాలుగా సమాజంలో మార్పు తేవాలని సంఘం యొక్క ఆలోచన అన్నారు.ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టు కున్నాయి. జాతీయ సాహిత్యం పుస్తకాలను విక్రయించారు.ఈ కార్యక్రమంలో మల్కాజిగి రి వాసులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాదన్నపేట్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ సోమవారం మాదన్నపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. నగర పోలీస్ కమీషనర్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా మాన్నపేట్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ ంసదర్భంగా నగర పోలీస్ కమీషనర్ పోలీస్ స్టేషన్‌లో పత్యేకంగా వివిధ కేసుల పురోగతి,పోలీసింగ్ విధానాలు, సామాజీక-మత పరిస్థితులు,ఇతర అంశాలను ప్రత్యేకంగా సమీక్షించారు. సిబ్బందితో సమావేశమై,వారి రోజువారి విధులు,హాజరు, క్రమశిక్షణ గురించి ఆరా తీశారు. పోలీస్ స్టేషన్‌కు సంబంధించిఎరికార్డులను పరిశీలించారు. హైదరాబాద్ నగరంలో పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్‌కు ప్రాధాన్యం ఇస్తున్నామని,ఈ నూతన విధానం నగర ప్రజల భద్రతకు ఏంతగానో దోహదపడుతుందని,పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్‌లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ,ట్రాఫిక్-రోడ్డు భద్రత,మహిళా-చిన్నారుల రక్షణ,టెక్నాలజీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం,సైబర్ క్రైమ్స్,ఆర్థిక నేరాల నియంత్రణ,24/7 సిటిజన్ సర్వీసెస్,సిబ్బంది సంక్షేమంవంటి అంశాలపై ప్రత్యేక దృష్టిని సారిస్తాం,ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెంచడం మనందరి ప్రధాన భాధ్యత విధుల్లో క్రమ శిక్షణగా,అంకితభావంతో వ్యవహారించాలన్నారు. విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచే సిబ్బందిని గుర్తించి ప్రొత్సహిస్తామని, తప్పు చేసే అధికారులు,సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోడానికి వెనుకాడమని ఆయన చెప్పారు. పోలీస్ స్టేషన్‌కువచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదగా ప్రవర్తించాలని, వారికి తగిన న్యాయం జరిగేలా చూడాలని, కేసుల నమోదులో ఏటువంటి నిర్లక్ష్యం చేయవద్దన్నారు. మహిళలకు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే కేసు నమోదుచేసి,ఆలస్యం చేయకుండా విచారణ చేపట్టి ఛార్జిషీట్‌ను త్వరగా దాఖలు చేయాలని, ప్రతి ఫిర్యాదుదారుడు సంతృప్తిగా స్టేషన్‌నుంచి వెళ్లేలా చూడాలన్నారు. ఇటీవల సుమయ్య హత్య కేసులో నిర్వహించిన చురుకైన విచారణ,త్వరిగతంగా గుర్తింపు,అరెస్టులు కారణంగా బాధితురాలి తండ్రి అజీముద్దీన్ ఫారూఖ్ ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్‌ను వ్యక్తిగతంగా కల్సి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం కమీషనర్ మాదన్నపేట్‌లోని సున్నీత ప్రాంతాలను పరిశీలించి,పికెట్లు ,సి.సి.కెమెరాలను, పోలీసుల సిద్ధస్థితిని సమీక్షించారు. ఆయన స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు,శ్రేయస్సు గురించి అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సి.పి. తఫ్సీర్ ఇక్బాల్, ఎస్.బి. డి.సి.పి. ఆపూర్వరావు, సౌత్ ఈస్ట్ జోన్ డి.సి.పి. చైతన్యకుమార్, అదనపు డి.సి.పి. కె. శ్రీకాంత్, ఏ.సి.పి. వెంకట్‌రెడ్డి,ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు,శ్రీను నాయక్ త దితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు తొలగించి కోమటికుంటను రక్షించాలి : ఆకుల సతీష్









నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఇటీవల కాలంలో హైకోర్టు కోర్టు తీర్పుని (ఏపీ5954 /2024) పట్టించుకోకుండా హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ఓ కన్స్ట్రక్షన్ కి కోమటి కుంట చెరువు 8,9 బ్లాకుల నందు మళ్ళీ నిర్మాణానికి చేసుకోవడానికి అక్రమ ఉత్తర్వులు ఇవ్వడంపై చర్యలు తీసుకుని, అక్రమ నిర్మాణాలు తొలగించీ కోమటికుంటను రక్షించాలని సోమవారం మేడ్చల్ కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తాకి ఆకుల సతీష్ ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడు బాచుపల్లి కోమటికుంట చెరువు నందు నిబంధనలకు విరుద్ధంగా హెచ్ఎండిఏ కమిషనర్ తప్పుడు ఉత్తర్వులు ఇవ్వడంపై రాష్ట్ర ప్రభుత్వం, హైడ్రా కమిషనర్, జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే హెచ్ఎండి కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసి, కోమటికుంట చెరువులో ఎనిమిది, తొమ్మిది బ్లాకులు నిర్మాణం జరగకుండా కూల్చివేసి చెరువును పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, శ్రీనివాస్ గౌడ్, అరుణ్ రావు, కవిత రెడ్డి, చందు, పాండు తదితరులు పాల్గొన్నారు.

# అల్మాస్‌గూడ,గుర్రంగూడ రోడ్లపై మురుగు నీటి సమస్య తీవ్రత



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 06): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో అల్మాస్‌గూడ నుండి గుర్రంగూడకు వెళ్లే ప్రధాన రోడ్డుపై అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్ పగిలిపోవడంతో మురుగు నీరు రోడ్డుమీద పారుతూ తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. ఫలితంగా ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, అలాగే 24వ, 26వ డివిజన్లకు చెందిన విశాఖనగర్ ఫేజ్%-%3, శ్రీ సాయి హోమ్స్, శ్రీ వెంకటేశ్వర కాలనీ నివాసితులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఈ పరిస్థితిని స్థానికులు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ, కొంతమంది కాలనీవాసులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలన నిర్వహించారు. డ్రైనేజ్ పైప్ పగిలి రోడ్డంతా మురుగు నీరు వ్యాపించి, దుర్వాసనతో పాటు ఆరోగ్య సమస్యలకు దారితీస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

సమస్యపై మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడిన నాయకులు, సమస్య తీవ్రతను వివరించగా కమిషనర్ డి.ఈ. వెంకన్న తక్షణ చర్యలు తీసుకునేలా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నవారు మల్లా రెడ్డి, గోలి రంజిత్ రెడ్డితో పాటు కాలనీవాసులు రూపచారి, సందీప్ రెడ్డి, చెవుల శ్రీను, రాజశేఖర్, గాంధీ నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జల్‌పల్లిలో ఓట్ చోరీ సంతకాల పోరుబాటు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 06):దేశవ్యాప్తంగా ఓట్ చోరీ సంతకాల పోరుబాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం సమర శంఖం పూరించిందని జల్ పల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పిలుపుమేరకు జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఓట్ చోరీ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ. ఓటర్ల జాబితాలో జరుగుతున్న అక్రమాలకు సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని, అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఓట్ చోరీ సంతకాల పోరుబాటు కార్యక్రమాన్ని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు, జల్ పల్లి గ్రామం అంబేద్కర్ విగ్రహం వద్ద ఓట్ చోరీ సంతకాల కార్యక్రమాన్ని చేపట్టారు.
ఓట్ల చోరీపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే కర్ణాటక, మహారాష్ట్ర, బీహార్ లో ఉద్యమాలు చేస్తుందని, అదే తరహాలో తెలంగాణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్ల చోరీపై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. మన నాయకులను మనం ఎన్నుకునేందుకు, భారత రాజ్యాంగం మనకు ఓటు హక్కు ద్వారా స్వేచ్ఛ కల్పించిందని, జల్ పల్లిలో చేపడుతున్న ఓట్ చోరీ సంతకాల పోరుబాటుకు ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మన్న రవికుమార్, జల్ పల్లి ఐఎన్ టియుసి అధ్యక్షులు చింతకింది నవీన్ గౌడ్, నవాజ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.